నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 02, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# జయ జయ జయహే తెలంగాణ

# తెలంగాణం

- ఎంతో మంది బాలిదానాల త్యాగఫలం
- ఉద్యమ యుద్ధం పురుడు పోసుకుంది మన పాల్వంచలో
- తెలంగాణ ఉద్యమనికి కారణాలు
- తెలంగాణ చరిత్ర













2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)
తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం అయిన రోజు.
దశబ్దాల కాలంగా వివక్షకు గురైన జనం సొంత రాష్ట్రం సాధించుకున్న రోజు. నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. ఇవాల్టితో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తయి పదకొండవ వసంతంలోకి అడుగుపెడుతుంది నా తెలంగాణ మన అందరి తెలంగాణ. తెలంగాణ సాధన ఏ ఒక్కరివల్లో సాధ్యం కాలేదు సకల జనుల సమైక్య పోరాటంతో, ఎంతో మంది తెలంగాణ ఉద్యమకారుల పోరాటంతో 1200 మంది అమరవీరుల త్యాగఫలంతో ఆత్మబలిదానాలతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. నీళ్లు, నిధులు, నియమాకాల నినాదంతో దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. భారతదేశం యొక్క నడిబొడ్డున ఉన్న తెలంగాణ, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం, శతాబ్దాల నాటి చరిత్రను కలిగి ఉంది. వైవిధ్యభరితమైన ప్రకృతి దృశ్యాలు, శక్తివంతమైన సంస్కృతి, గొప్ప వారసత్వానికి పేరుగాంచిన నేల తెలంగాణ.

## కాసులు కురిపిస్తున్నా కల్తీ సిగరెట్లు..?

2 లో..

- -కోట్లల్లో వ్యాపారాలు...
- కొండెక్కుతున్న ప్రజల ప్రాణాలు..?
- -పెద్ద బజార్ సాక్షిగా అక్రమ దందా..?
- -చేతివాటం ప్రదర్శిస్తున్న సేల్స్ మేన్స్.
- -ఇదంతా కామన్ అంటున్న ఏజెంట్.
- -నకిలీ సిగరెట్ల ముఠా పై నిఘా ఏది...?
- -అధికారులు నిద్రావస్థా వీడాలంటున్నా ధూమపాన ప్రియులు.




## ఫీజు దోపిడీ..!




- మధ్యతరగతి కుటుంబాలే టార్గెట్..!!
- ప్రైవేట్ విద్యా సంస్థలో నియంత్రణ ఏది..!!!
- అధిక ఫీజులు వసుసు చేస్తే చర్యలు తీసుకుంటాం
- నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్

2 లో..

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - ప్రైవేట్ విద్యాసం స్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ దోపిడికి పాలపడుతున్నారు వారిని శిక్షించాలని ఎన్ఎస్ఎఫ్ (నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్)- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, భద్రాది జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్ తెలిపారు. ప్రతి విద్యాసంవ త్సరం 20 నుండి 30శాతం వరకు ఫీజులు పెంచుకుపో తున్నారు. పాలకులు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపి డికి కళ్లెం వేస్తామని ఏళ్ళ తరబడి నుండి చెబుతున్న ఆచ రణలో పెట్టడం లేదు.

# జయ జయ జయహే తెలంగాణ ....

**-తెలంగాణ ఉద్యమానికి కారణాలు**

**-పెద్దమనిషి ఒప్పందంపై అసంతృప్తి...**

ఆంధ్రప్రదేశ్లో విలీన సమయంలో తమ ప్రయోజనాలను కాపాడేందుకు ఉద్దేశించిన పెద్దమనుషుల ఒప్పందం అమలులో సరైన రీతిలో జరగలేదని తెలంగాణ ప్రజలు భావించారు. ఉద్యోగావకాశాలు, విద్యా సౌకర్యాలు, రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఒప్పందం ఉల్లంఘించబడిందని వారు నమ్మారు.

**-ముల్కీ నియమాలు, ఉపాధి...**

ముల్కీ నిబంధనల ప్రకారం హైదరాబాదు వలస వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగులను 12 సంవత్సరాల తర్వాత స్థానిక నివాసితులుగా పరిగణించాలి. ఈ నిబంధన తెలంగాణా ప్రజలకు మొదటగా రిజర్వ్ చేయబడిన ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రవేశాన్ని కల్పించింది. ఇది స్థానిక జనాభాలో ఉపాధి అవకాశాల కోసం అన్యాయమైన పోటీ అనే భావనకు దారితీసింది.

**-వశిష్ట భార్గవ కమిటీ ఫలితాలు..**

జెంటిల్మెన్ ఒప్పందం అమలును అంచనా వేయడానికి ఏర్పాటు చేసిన వశిష్ట భార్గవ కమిటీ, ఒప్పందంలోని నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణలో సుమారు 4,500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని నివేదించింది. ఈ అన్వేషణ తెలంగాణ ప్రజల్లో అన్యాయమనే సెంటిమెంట్ను మరింత పెంచింది.

**-నిధుల మళ్లింపు..**

వశిష్ట భార్గవ కమిటీ నివేదిక ప్రకారం, 1956 మరియు 1968 మధ్య తెలంగాణ అభివృద్ధికి ఉద్దేశించిన రూ 283 మిలియన్ ల కేటాయింపు ఆంధ్రా ప్రాంతానికి మళ్లించబడింది. ఈ నిధుల మళ్లింపు తెలంగాణ ప్రగతికి, సంక్షేమానికి ఉద్దేశించిన వనరులను హరించడంగా భావించబడింది. ఈ కారణాలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం విస్తృత సమీకరణ, డిమాండ్కు దోహదపడ్డాయి, ఇది 2014లో రాష్ట్ర ఏర్పాటుకు దారితీసింది.

**-తెలంగాణ చరిత్ర....**

తెలంగాణ ఏర్పడక ముందు హైదరాబాద్ స్టేట్ అని పిలువబడింది. 1948లో నిజాం పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైంది. 1948 నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రం (ప్రస్తుత తెలంగాణ) పోలీస్ చర్యతో భారత్లో విలీనం అయింది. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా కొనసాగింది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ప్రక్రియను




పర్యవేక్షించేందుకు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సిఫారసుల మేరకు 1956 నవంబర్ 1న తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో విలీనం చేయబడింది. 1956 నవంబర్ 1వ తేదీన ఆంధ్రలో తెలంగాణ విలీనమై పెద్దమనుషుల ఒప్పందంతో(జెంటిల్ మెన్ అగ్రిమెంట్) ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇరు ప్రాంతాల నేతలతో చర్చలు జరిపింది. ఈ ఒప్పందంతో హైదరాబాద్ రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక రక్షణలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఒప్పందాన్ని ఆంధ్రా పాలకులు తుంగలో తొక్కడంతో 1969లో తొలిసారి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఖమ్మం జిల్లా పాల్వంచలో ఉద్యమం తొలుత ప్రారంభమైంది. అది మిగతా ప్రాంతాలకు పాకింది. రక్షణలు అమలు కావడం లేదని భావించిన తెలంగాణ ప్రజలు తొలిసారిగా ఉద్యమించారు. పోలీసుల కాల్పుల్లో 300 మంది చనిపోయారు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజాసమితి పార్టీని స్థాపించారు. 1969లో తొలిదశ ఉద్యమం తీవ్రస్థాయికి చేరింది. ఓయూలో విద్యార్థుల పోరాటం, మృతితో తరస్థాయికి చేరింది. రెండు ప్రాంతాల నేతలతో పలు దఫాలుగా చర్చలు జరిపిన తర్వాత, 1969 ఏప్రిల్ 12న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎనిమిది అంశాల ప్రణాళికను రూపొందించారు. తెలంగాణ నాయకులు ఆ ప్రణాళికను తిరస్కరించడంతో తెలంగాణ ప్రజాసమితి ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగాయి. 1972లో తెలంగాణ పోరాటానికి ప్రతిగా ఆంధ్ర-రాయలసీమ ప్రాంతాల్లో జై ఆంధ్ర ఉద్యమం మొదలైంది. ఇరు ప్రాంతాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు 1973 లో నాటి ప్రధాన మంత్రి ఇంధిరా గాంధీ ఆరు సూత్రాల పథకాన్ని (సిక్స్ పాయింట్ ఫార్ములా) ప్రతిపాదించారు. దీనికి ఆంధ్రా, తెలంగాణ నేతలు అంగీకరించారు. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రాంతాల్లో ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలు ఆగిపోయాయి. 1985లో తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో నియామకాలపై ఏడ్చి ఈ ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయం పై ఫిర్యాదు చేశారు. ఎన్టీ రామారావు సారథ్యంలోని అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఉద్యోగాల్లో తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వ ఉత్తర్వును తీసుకొచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురైయ్యారు. అన్ని వనరులు సీమాంధ్ర ప్రాంతం వారే అనుభవించడం వల్ల తెలంగాణ ప్రజలు అసంతృప్తికి లోనయ్యారు. 1990లో జరిగిన వరంగల్ రైతు కూలీ సంఘం బహిరంగ సభతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తిరిగి ప్రారంభమైంది. 1999 వరకు ప్రాంతీయ ప్రాతిపదికన రాష్ట్ర విభజన చేయాలని ఏ వర్గాల నుంచి డిమాండ్ లేదు. 1999లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి గొంతెత్తి నినాదించారు. ఈ సమయంలోనే 2001 ఏప్రిల్ 21వ తేదీన కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవీకి రాజీనామా చేసి.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి అంకురార్పణ చేశారు. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ టీఆర్ఎస్ స్థాపించారు. 2004లో టీఆర్ఎస్తో కాంగ్రెస్ పార్టీ పెత్తు పెట్టుకుంది. దీంతో తెలంగాణ జాతీయ ఎజెండాగా మారింది. 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ 26 అసెంబ్లీ, 5 లోకసభ స్థానాల్లో గెలిచింది. 2006లో కేసీఆర్ యూపీఏకీ మద్దతు ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఎంపీ పదవికి రాజీనామా చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. 2008లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేశారు. కానీ ఉప ఎన్నికల్లో సత్తా చాటలేకపోయారు. 10 అక్టోబర్ 2008లో చంద్రబాబు తెలంగాణకు అనుకూలంగా ప్రణబ్ కమిటీకి లేఖ ఇచ్చారు. 2009లో టీఆర్ఎస్, టీడీపీ కలిసి పోటీ చేశాయి. 2009 డిసెంబర్ 9న యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ ప్రకటన చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించారు. కేసీఆర్ దీక్షకు యావత్ తెలంగాణ సమాజం మద్దతు పలికింది. ఆ తర్వాత ఏపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామాలు చేశారు. నవంబర్ 29 వ తేదీ నుంచి ఉద్యమం తీవ్రస్థాయికి చేరింది. ఆయన దీక్షకు తెలంగాణ వాదులు,



విద్యార్థులు, ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. తెలంగాణలో ఉద్యమం ఊపందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి శ్రీకాంత చారి ఆత్మబలిదానం చేసుకున్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేసీఆర్ నిమ్స్లో దీక్ష కొనసాగించడంతో డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నామని కేంద్ర హోంమంత్రి చిదంబరం ప్రకటించారు. దీంతో కేసీఆర్ దీక్ష విరమించారు. 2009 డిసెంబర్ 23న యూపీఏ తన ప్రకటనను వెనక్కి తీసుకుంది. 24 డిసెంబర్ 2009న కోదండరాం నేతృత్వంలో తెలంగాణ జేఏసీ ఆవిర్భవించింది. మరోవైపు తెలంగాణ ఏర్పాటుపై కేంద్రం శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో 2011 సెప్టెంబర్ 13న సకల జనుల సమ్మె నిర్వహించారు. 42 రోజుల పాటు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. టీజేఏసీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్, సడక్ బంద్, రైల్వే రోకో తెలంగాణ ధూంధాం, తెలంగాణ గర్జన, పాదయాత్రలు, బోనాలు, రహదారులపై వంట వార్పు, మానవహారాలు, సడక్బంద్లు, రైల్లోకోలు, సహపంక్తి భోజనాలు, మిలియన్ మార్చ్, సాగరహారం, చలో అసెంబ్లీ, సకల జనుల సమ్మె తదితర కార్యక్రమాలను నిర్వహించారు. 2013 జులై 30న హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సీడబ్ల్యూసీ నిర్ణయానికనుగుణంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 2013 డిసెంబర్ 5 న తెలంగాణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంటు 2014 ఫిబ్రవరి18న తెలంగాణ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఎంపీ లగడపాటి రాజగోపాల్ లోకసభలో పెప్పర్ స్ప్రే చల్లారు. 2014 జూన్ 2న తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది. కేసీఆర్ తెలంగాణ తొలి సీఎంగా జూన్ 2న ప్రమాణ స్వీకారం చేశారు.

## కాసులు కుర్పిస్తున్న కల్తీ సిగరెట్లు..?

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- అడిగే వారు లేరు, ఆపే వారు లేరు తమదే ఇష్టరాజ్యంగా సాగుతుంది ప్రస్తుతం నకిలీ సిగరెట్ల విక్రయదారుల తీరు. అక్రమ మార్గాల ద్వారా, అధిక సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతూ ఇస్త్రిరి చొక్కా నలగకుండా కోట్ల రూపాయలను నకిలీ సిగరెట్ల దందా ద్వారా సంపాదిస్తున్నారు. బ్రాండెడ్ సిగరట్లే వీరి టార్గెట్ వాటిని మక్కి టూ మక్కిగా ఎక్కడ లభిస్తాయో తెలుసుకొని తెలివిగా ఎవరికి అనుమానం రాకుండా మార్కెట్ ల్లోకి వాటిని విక్రయిస్తూ లైసెన్సడ్ వ్యాపారంగా కలరింగ్ ఇస్తూ ఏదేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారు. కల్తీ సిగరెట్ల వలన దుమాపాణ ప్రియులకి ఏమైనా తమకు సంబంధం లేదు మా వ్యాపారం సజావుగా సాగుతుంది చాలు మాకు అన్నట్లుగా వుంది గోడౌన్ నిర్వాహకుల తీరు. మరో పక్కన పెద్ద బజార్ సాక్షిగా హోల్ సేల్ డీలర్ల ద్వారా తమ వ్యాపారాన్ని విస్తరించే పనిలో పడ్డారు గోడౌన్ నిర్వాహకులు. ఇదే అదునుగా తమ వ్యాపారాన్ని విచ్చలవిడిగా చేసి పాన్ షాప్, కిరాణా దుకాణాలకు ఆఫర్లు ఇస్తూ వారిని సైతం బుట్టలో పడేసి ఇష్ట రాజ్యంగా అమ్మకాలు చేస్తున్నారు సేల్స్ మెన్లు. ఈ విషయం పై సదరు గోడౌన్ వర్క్ ని ప్రశ్నించగా ఇదంతా కామన్ అని మాకు తెలిసిన విషయమే గతంలో కొంతమందిని పోలీసులు అరెస్ట్ కూడా చేసారు, మా దృష్టికి ఈ విషయం వచ్చిన కంపెని వారికీ పిర్యాదు కూడా చేయడం జరిగింది అని వారు పట్టించుకోవడం లేదని చెప్పుకుంటూ వచ్చారు. ఇంత జరుగుతున్నప్పటికి ఈ నకిలీ ముఠా పై ఎలాంటి నిఘా లేకపోవడం, మార్కెట్ మొత్తం వాళ్ళ నకిలీ సరుకుని సప్లై చేస్తూ దండుకుంటున్న అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం చూస్తుంటే ఇదంతా వారి కనుసన్నాల్లో జరుగుతుందేమో అన్న అనుమానం వస్తుంది అంటున్నారు దుమపాణ ప్రియులు. ఇప్పుడు అయిన అధికారులు కళ్ళు తెరచి ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతు, కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనానికి గండి కొడుతు స్వచ్ఛ, స్వతంత్రగా తిరుగుతున్న ఈ నకిలీ గాళ్ళ పని పట్టాలంటున్నారు ప్రజలు.

## ఫీజు దోపిడీ..!

దీంతో యాజమాన్యాలు ఎవరికి వారు ఫీజులు పెంచుకుంటూ పోతుండడంతో పేదింటి విద్యార్థులకు ప్రైవేట్ విద్య అందని ద్రాక్షలా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అధికారులు తెలిపిన లెక్కల ప్రకారం చాలా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. యాజమాన్యాలు ఎల్ కేజీ నుండి మొదలుకొని పదవ తరగతి వరకు వేలల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం ,ఇల్లందు, మధిర ,పినపాక, సత్తుపల్లి, భద్రాచలం, ఇంకా నియోజకవర్గాల పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు పెద్ద మొత్తంలో ఉండగా కనీసం మండల కేంద్రంలో రెండు నుండి మూడు, ఇక చాలా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. యాజమాన్యాలు వసూళ్లు చేస్తున్న ఫీజుల విషయాన్ని పరిస్థిలిస్తే ఎల్ కేజీ చదివే విద్యార్థికి రూ 25వేల నుండి మొదలుకొని రూ 40వేల వరకు వసూళ్లు చేస్తున్నారు. ఇలా 5వ తరగతి వరకు ప్రతి సంవత్సరం తరగతికి 20 నుండి 30శాతం వరకు ఫీజులు పెంచుకుంటుపోతున్న పరిస్థితి. 6వ తర గతి తరువాత ఐఐటీ ఫౌండేషన్ పేరుతో అదనంగా వసూళ్లు చేస్తున్నారు. 6వ తరగతి విద్యార్థికి రూ 60వేల నుండి రూ 75వేల వరకు ఫీజు తీసుకుంటున్నారు. 10వ తర గతి విద్యార్థులకు రూ. 80 నుండి రూ. 1.5లక్షల ఫీజును ముక్కుపిండి వసూళ్లులు చేస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఐఐటీ, టాలెంట్, ఈ కొత్త కొత్త పేర్లతో ఇల్లు వంటి ఆకర్షణీయమైన పేర్లతో కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తామంటూ బ్రోచర్లను ముద్రిస్తూ గ్రామ స్థాయిలో నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు పాఠ శాలలో పని చేయాలంటే ప్రతి ఉపాధ్యాయులకు, సిబ్బందికి అడ్మిషన్లు చేపించాలనే నిబంధనలు పెడుతు న్నారు.

**-ఫీజు నియంత్రణ ఏది..?**

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. విద్యాసంవత్సరం ప్రారంభంలో కాస్తా హడావుడి చేస్తూ వారి దోపిడిని అడ్డుకట్ట వేస్తామని ప్రకటనలు చేస్తూ చేతులు దులుపు కుంటున్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహిం చిన సామాన్యులు సైతం తమ పిల్లల భవిష్యత్ కోసం వారి తహతకు మించి ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్ల లను చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీన్ని ఆస రగా చేసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇదే అదునుగా చేసుకోని వారిని జలగల్లా పీల్చు కుంటూ ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారు. గత పాల కులు ఫీజు నియంత్రణ కోసం ఎన్నో జీఓలు ఇచ్చారు. అవి ఏవి కూడా అమలుకు నోచుకోలేదు. వసూళ్లు చేసిన ఫీజుల్లో యాజమాన్యాలు 50శాతం వేతనాలకు, 15శాతం పాఠశాల నిర్వహణకు, మరో 15శాతం విద్యుత్, అద్దెకు, ఇంకో 15 శాతం సిబ్బంది బీమా భవి ష్యత్ నిధికి కేటాయించాలని నిబంధనలు జారీ చేసిన ఎక్కడ కూడా ఇది అమలుకు నోచుకోకపోవడం గమనార్హం.

**-ప్రతిదీ వ్యావారమే...**

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యతో పాటు ప్రతిది వ్యాపారంగానే చూస్తున్నారు. విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకునేందుకు యూనిఫాంల నుండి మొదలుకొని టై, బెల్టు, షూలతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు బక్కులు, పెన్ను. పెన్సిల్ ల వరకు అమ్మేందుకు ప్రత్యేకంగా స్కూల్ ఆవరణంలోనే దుకాణాన్ని తెరుస్తున్నారు. ఏ విద్యార్థికి ఏది అవసరం ఉన్న అందులోనే కొనుగోలు చేయాలన్న నిబంధన పెడుతున్నారు. ఆ వస్తు వులను బహిరంగ మార్కెట్ కంటే 50శాతం అధిక ధర లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆజమాయిషి లేకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుంది. ఇప్పటికైన పాలకులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల దోపిడికి కళ్లెం వేయ్యాలని విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి జాడి దినేష్, దుర్గం ప్రవీణ్, ములుగు జిల్లా ఎంఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బాడిశ సువాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరప పోట్టయ్యకు జోహార్లు అర్పించిన గుమ్మడి నరసయ్య



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రగతిశీల హమాలి అండ్ రైస్ మిల్ సీనియర్ హమాలి కార్మికుడు ఇరపపొటయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మండలంలోని వేపలగడ్డ గ్రామంలో ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఐ ఎఫ్ టు యు జిల్లా కార్యదర్శి షేక్ యాకోబు షావలి వారి స్వగ్రాహానికి వెళ్లి ఇరప పొట్టయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మనసే మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఇల్లందు మురళి సేటు మిల్లులో అత్యంత నిజాయితీగా పనిచేశారని హమాలీ కార్మికుల వేతన ఒప్పందంలో రైస్ మిల్లు యజమానులతో నిక్కచ్చిగా నిలబడి ఒప్పందం చేసుకునే దాంట్లో ఇటు యూనియన్ తో అటు యజమానులతో కార్మికుల పక్షాన నిలబడి నిక్కచ్చిగా మాట్లాడి పలు అగ్రిమెంట్లు జరిపే వాడని తెలిపారు. శనివారం హమాలీలందరూ పనులు బంద్ చేసి మృతుడు పొట్టయ్య దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. పొట్టయ్యకు నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ నుండి ముఠామేస్త్రిలు సదానందం, రామ్మూర్తి, ఐఎన్టీయూసీ నాయకులు పై బజార్ మేస్త్రిలు కుప్పం సమ్మయ్య,చర్చి ప్రసాద్, కింది బజార్ మేస్త్రి లలో బోళ్ల సీతారాములు, కంబాల బిక్షపతి,మురళి సేటు మిల్లు మేస్త్రీలు చందర్, అనబత్తుల నరేష్,వాగొడ్డు మేస్త్రీలు వెంకన్న, చిన్న లింగయ్యలు పాల్గొని సంతాపం తెలిపారు.

# రేగళ్ళగుంపులో సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-మండల పరిధిలోని రేగళ్ళగుంపు గ్రామంలో నివాసం ఉంటున్న గొత్తికోయల ప్రాంతంలో సమరిటన్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. గొత్తికోయ ఆదివాసీ కుటుంబాల వారికి ఉపయోగ పడే విధంగా ఎస్ ఫౌండేషన్ వాళ్ళ సహకారంతో వీటిని గ్రామంలో అమర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ ఫౌండేషన్ టీం, సమరిటన్స్ ఎన్జిఓ టీమ్ మరియు అశ్వారావుపేట వవన్ కళ్యాణ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులకు గొత్తికోయ కుటుంబాల వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే నేరుగా ఫోన్ చేయండి

**- కొత్తగూడెం రూరల్ విద్యుత్ శాఖ ఏడిఈ ఎండి యాసిన్**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం రూరల్ సబ్ డివిజన్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నేరుగా విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి తమ సమస్యను వివరించాలని. కొత్తగూడెం సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ ఎండి యాసిన్ తెలిపారు. శనివారం ఆయన మీడియాకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ అంతరాయాన్ని అధిగమించేందుకు విద్యుత్ శాఖ ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తులు నేరుగా డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి సమస్యను తెలిపినట్లు ఐతే నేరుగా సిబ్బంది అక్కడికి చేరుకొని విద్యుత్ అంతరాయం లేకుండా పరిష్కరిస్తారన్నారు. గ్రామస్తులు ఆయా డివిజన్ పరిధిలో చేయవలసిన ఫోన్ నెంబర్లు ... సుజాతనగర్ 9491074690 , బృందావనం 9493546428 , చంద్రుగొండ 9491074692 , మద్దుకూరు 9491075363 , పోకల గూడెం 8331017683 , జూలూరుపాడు 9491075358 , పడమటి నర్సాపురం 9492461967 , పాపకొల్లు 7416414871 , పెంట్లం 9492462322 , నెంబర్లకు గ్రామస్తులు నేరుగా ఫోన్ చేయాలని సూచించారు.

## వైభవంగా వేంకటేశ్వరుని కళ్యాణం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వెంకటేశ్వరుని కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- ఆలయాలకు భారీ సంఖ్యలో బారులు తీరిన భక్తులు**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-హనుమాన్ జయంతిని పునస్కరించుకొని శనివారం చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ లోని భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో, అయ్యన్నపాలెం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో, పోకలగూడెం, బెండలపాడు, ఆంజనేయస్వామి ఆలయాల్లో, హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, తమలపాకులతో అర్చనలు, నిర్వహించారు. అనంతరం దేవాలయంలో హనుమాన్ చాలీసా, పారాయణం, చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులందరికీ పురోహితులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఇల్లందు ఏరియా మే నెల బొగ్గు ఉత్పత్తి 107 శాతం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు ఏరియా మే నెల బొగ్గు ఉత్పత్తి 107శాతం వచ్చిందని శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఏరియా జి.యం జాన్ ఆనంద్ వెల్లడించారు. మే-2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.22 లక్షల టన్నులకు గాను 3.46 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 107 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.08 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.93 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 2.38 లక్షల టన్నులు మొత్తం 3.39 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని , ఏప్రిల్ నెలలో 2 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియా కు కేటాఎంచిన వార్షిక బొగ్గు లక్ష్యం 41.30 లక్షల టన్నులకు గాను 6.75 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 105 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులకు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

## దమ్మపేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

**-పాల్గొన్న మాజీ యంఎల్ఏ మెచ్చా**



దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్) - మండల కేంద్రంలోని జిసిసి కార్యాలయ ఆవరణంలో వేంచేసి ఉన్న శ్రీ విజయ మహాగణపతి, మర్రి భక్తాంజనేయ దేవాలయాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జిసిసి మేనేజర్ సుగ్గల నరసింహారావు, అకౌంటెంట్ యార్లగడ్డ పోలా రావు, పర్యవేక్షణలో భారీ అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు. ఈ క్రమంలోనే స్వామివారి ఊరేగింపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న తీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ దిశలోనే మాజీ ఎమ్మెల్యే మెచ్చాతో పాటు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో బస్ డిపో ఉన్నట్టా????..... లేనట్టా???....

- సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు
- కాలం తీరిన బస్సులను ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- డీజిల్ ఫిల్లింగ్ కోసం ఖమ్మం, కొత్తగూడెం డిపోలకు వెళ్తున్న వైనం
- డిపో అభివృద్ధి కి ఎమ్మెల్యే కృషి చేయాలని ప్రజల వేడుకోలు








ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న ఇల్లందు పట్టణంలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేసినప్పటికీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తొలుత 30 బస్సులు ఏర్పాటు చేస్తామని ఆనాటి ప్రభుత్వం చెప్పినప్పటికీ అధికారులు 18 బస్సులను మాత్రమే ఇల్లందు డిపోకు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇల్లందులో డిపో పడిందనే సంబరం తప్ప ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే అందుకనుగుణంగా బస్సులు లేకపోయేసరికి ప్రజలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. కనీసం డిపో ఏర్పడక ముందు నడిచిన బస్సులు కూడా ఇప్పుడు నడవడం లేదన్న ఆరోపణలు కూడా ప్రయాణికుల నుండి వినిపిస్తున్నాయి. డిపో వస్తే ఇల్లందు చుట్టుపక్కల మండలాలకు బస్సులు నడుస్తాయని భావించిన ప్రజలకు నిరాశ ఎదురైంది. ఇదిలా ఉండగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. దీంతో బస్సులో విపరీతమైన రద్దీ పెరిగి కిక్కిరిసిపోతున్నాయి. ఇతర ప్రాంతాల్లో తమకున్న అవసరాలను ఈ పథకం ఉన్నప్పుడే పూర్తి చేసుకోవాలన్న ఆతృతతో మహిళలు విపరీతంగా ప్రయాణాలు చేస్తుండటం గమనార్హం.

–బస్ డిపో అభివృద్ధికి ఎమ్మెల్యే కోరం పైనే ఆశలు

ఇల్లందు ప్రజల ఆకాంక్ష మేరకు గత ప్రభుత్వం ఆర్టీసీ డిపోను తీసుకువచ్చింది. ప్రయాణికుల సౌలభ్యం కోసం తొలుత డిపోకు 30 బస్సులను కేటాయిస్తామని ఆనాటి ప్రభుత్వం చెప్పింది. అయితే ఇంతలోనే సార్వత్రిక ఎన్నికల రావడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. అదృష్ట వశాస్తు గెలిచిన ఎమ్మెల్యే అధికార పార్టీలకి చెందినవారు కాబట్టి డిపో అభివృద్ధి చెందుతుందన్న ఆశలు ప్రజల్లో బలపడ్డాయి. ఈ నేపథ్యంలో బస్సుల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత ప్రస్తుత శాసనసభ్యులు కోరం కనకయ్య పై పడింది. కాబట్టి త్వరితగతిన ఎమ్మెల్యే సంబంధిత మంత్రి, అధికారులను సంప్రదించి బస్సుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని విన్నవించుకుంటున్నారు. ఇల్లెందుకు బస్ డిపోను తెచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వం అయితే బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రజలు భావిస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం డిపోలో డీజిల్ బంక్ లేకపోవడం మూలంగా ఖమ్మం, కొత్తగూడెం డిపోలకు వెళ్లి డీజిల్ ఫీలింగ్ చేసుకోవలసి వస్తున్నది. బస్సులు ప్రయాణికులతో డిపోలకు వెళ్లి డీజిల్ ఫిల్లింగ్ చేస్తుండటం మూలంగా వారికి అసౌకర్యం కలుగుతున్నట్లు తెలుస్తుంది. ఇల్లందు నుండి రాత్రి వేళల్లో హైదరాబాద్ వెళ్లే బస్సు సర్వీసులు, ఖమ్మం డిపో వెళ్లి డిజిల్ ఫిల్లింగ్ చేసుకుంటునందున బస్సులో ప్రయాణించే చంటి పిల్లలు, వృద్దులు సుమారు గంటసేపు దోమలకు, ఒక్క ఉక్కపోతకు బలికావలసివస్తున్నది. కాబట్టి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ విషయమై అధికారులను సంప్రదించి బస్సు డిపోలో డీజిల్ బంక్ ఏర్పాటు చేయించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్).**
మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆకు పూజలు, హనుమాన్ చాలీసా, కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని హనుమాన్ విగ్రహానికి, శ్రీ భ్రమరాంబ సమత మల్లిఖార్జున స్వామి ఆవరణంలోని హనుమాన్ విగ్రహానికి, కోదండ రామాలయం లోని హనుమాన్ విగ్రహానికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు గోళ్ళ రేణుక ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి ఆర్యవైశ్య మహిళలు ప్రతిరోజు సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం భజనలు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**- మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో బి అశోక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని ప్రాథమి, ఉన్నత, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామాల్లో తిరిగి ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. తల్లిదండ్రులకు కూడా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, ఉపకార వేతనాలు, ఇంగ్లీష్ మీడియం , డిజిటల్ క్లాస్ రూములు, ఏర్పాట్లు చేయడం జరిగిందని. నిర్భయంగా తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో మహిళా సంఘాల సహకారంతో అధిక సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అలాగే మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సమ్మక్క, నోడల్ అధికారి ఎం సత్యనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిఎస్, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అత్త ఇంట్లో కోడలు వీరంగం

**- టీవీ, ఫర్నిచర్ ధ్వంసం**

**- కోడలిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అత్త భద్రమ్మ**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–అర్ధరాత్రి పూట అత్త ఉంటున్న ఇంట్లో వీరంగం సృష్టించి రూ. 25 వేల విలువచేసే టీవీ, ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన సంఘటన ఇల్లందు పట్టణంలోని కాకతీయ నగర్లో జరిగింది. ఈ మేరకు అత్త ఈసం భద్రమ్మ కోడలు కవిత పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే ఈసం భద్రమ్మ భర్త రాములు మృతి చెందగా పెద్ద కుమారుడైన ఈసం వెంకటేశ్వర్లు ఆయన భార్య కవితతో తల్లి వద్దనే ఉంటున్నాడు. ఈసం వెంకటేశ్వర్లు కు తొలుత స్వరూప అనే యువతితో వివాహం జరపగా ఆమె అనారోగ్య కారణాలతో మృతి చెందింది. అనంతరం కొద్దిరోజుల తర్వాత వెంకటేశ్వర్లు కవితను రెండో భార్యగా చేసుకున్నాడు. వెంకటేశ్వర్లతో కవిత కొంతకాలం సంసారం చేసిన తర్వాత అత్త, భర్తతో గొడవపడి తల్లి ఇంటికి వెళ్ళింది. పెద్ద మనుషుల ఎదుట జరిగిన పంచాయతీల అనంతరం ఏడు సంవత్సరాల తర్వాత మళ్లీ అత్తగారింటికి వచ్చింది. ఈ క్రమంలో ప్రతిరోజు అత్త, కోడలు మధ్య వివాదాలకు జరుగుతూనే ఉన్నాయి. గురువారం అర్ధ రాత్రి రెండు గంటల సమయంలో కవిత అత్త ఉంటున్న గది తలుపును బద్దలు కొట్టి నానా దుర్భాషలాడి పీక నొక్కడానికి ప్రయత్నించిందని అత్త భద్రమ్మ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ గలాటలో ఆమె ఇంట్లో ఉన్న టీవీ, ఫర్నిచర్, తలుపులను ధ్వంసం చేసిందని భద్రమ్మ పోలీసులకు చెప్పింది. అంతేకాకుండా తన చిన్న కొడుకు, కోడలను సైతం బూతులు తిట్టిందని, మానసికంగా తనను వేధిస్తున్నదని, తన కూతురును, చిన్న కొడుకును, కోడలును, మనవరాల్లను ఇంట్లోకి రావద్దని బెదిరిస్తున్నదని ఆమె పేర్కొన్నారు. అయితే తన కోడలు కవిత వికృత చేష్టల మూలంగా ప్రాణ భయం ఉన్నదని, కాబట్టి పోలీసులు తగు న్యాయం చేయాలని ఆమె కోరింది.

# శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర



అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–అశ్వారావుపేట మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీప నందమూరి నగర్లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, సింధూర లేపన రజిత పుష్పార్చన, లక్ష తమలపాకుల సహస్రనామార్చన, అన్నాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ రక్ష స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాలను భక్తుల జయజయ ద్వానాల మధ్య మార్మోగింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా హనుమాన్ జయంతి పురష్కరించుకొని హనుమాన్ సేన ఆధ్వర్యంలో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. వందలాది మంది ద్విచక్రవాహన ర్యాలీ జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో జరిపారు. దీంతో ప్రధాన వీధులు కాషాయి జెండాల మయం అయింది.

# అంబరాన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు

**- అంజన్నకు అభిషేకాలు,అష్టోత్తరాలు, సిందూర తైలంతో ప్రత్యేక పూజ**
**- భారీగా హాజరైన భక్తులు**
**- సుమారు 500 మందికి మాహా అన్నదానం**







సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల,పట్టణ వ్యాప్తంగా ప్రతి వాడలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను అంభరాన్నంటేలా నిర్వహించారు.పట్టణంలోని మెట్టాంజనేయ స్వామి ఆలయం,రాజీవ్ నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో హానుమాన్ నగర్ లోని ప్రసన్నాంజనే స్వామి ఆలయం,అయ్యగారి పేట హానుమాన్ ఆలయాలతో పాటు మండల పరిదిలోని కొత్తూరు,సిద్దారం,గంగారం తదితర గ్రామాలలోని హానుమాన్ ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ,అంభరాన్నంటేలా నిర్వహించారు ఆలయ కమిటీ భాద్యులు.రాజీవ్ నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో చిలుకూరి హారికృష్ణారెడ్డి,దీప్తి దంపతుల నేతృత్వంలో మందపాటి అనిల్ రెడ్డి ఆద్వర్యంలో వేడుకలు జరగాయి. అంజన్నకు పంచామృతాలు, సిందూరం, తమలపాకులతో అభిషేకాలు ఆలయ పూజారి రామడుగు లుగుధర చార్యులు నిర్వహించి, అష్టోత్తర శత నామావళితో పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్బంగా క్యామా లక్ష్మి,రుత్తుల లక్ష్మి,నిమ్మగడ్డ రజిని,వభిలిశెట్టి యామిని,రామిశెట్టి రాజేశ్వరి, క్షత్రియ ప్రభావతి ,మందపాటి శారద,పసుమర్తి వెంకటనాగ మహాలక్ష్మిలు హనుమాన్ చాలీసా,శ్రీరామ అష్టోత్తరం పట్టించారు.అనంతరం వేడుకలకు హాజరైన భక్తులకు మాహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సుమారు 500 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ వేడుకలో అబ్దుల్లా , రామిశెట్టి కృష్ణ,పసుమర్తి కృష్ణారావు,రుత్తుల వెంకటేశ్వరరావు,నిమ్మగడ్డ శ్రీకాంత్,అర్జున్ ,హారి,చరణ్,వర్మ,హరీష్, సాయి, వభిలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హానుమాన్ జయంతి వేడుకలు





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండల పరిధిలోని రామకృష్ణా పురం బండిపాడు గ్రామంలోని సువర్చల సహిత శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు హనుమంతునికి పంచామృత అభిషేకాలు అనంతరం అష్టోత్తర శతనామావళి పూజ ఆకు పూజలు, శాస్త్రోక్తంగా వేద పండితులు మద్దిపట్ల నరసింహ పణి, తుంగతుర్తి రామకృష్ణ శర్మ లుఆధ్వర్యంలో జరిపారు అనంతరం మండల హనుమాన్ చాలీసా పారాయణ, కార్యక్రమం కేశగాని వెంకటేశ్వర్లు సుందరదాస్ , నిర్మలానంద నెహ్రు నేతృత్వంలో సంకీర్తన పారాయణ జరిగింది హనుమాన్ జయంతి ఉత్సవాలు విశిష్టత సనాతన ధర్మం భగవాన్ నామస్మరణ గొప్పతనాన్ని వారు భక్తులకు వివరించారు జైశ్రీరామ్ జై హనుమాన్ హరే రామ హరే రామ నామాలతో దేవాలయ ప్రాంగణం మారు మోగింది ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా గ్రహ నక్షత్ర దోషముల వలన కలిగే కీడులు తొలుగుతాయని సిరిసంపదలు లభిస్తాయని వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయములు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని పిల్లల విద్య, ఉద్యోగ, విషయాలు హనుమాన్ కృప వల్ల సిద్ధిస్తాయని వివరించారు.

# కన్నుల పండుగగా హనుమాన్ జయంతి ఉత్సవాలు







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి విఎం బంజర గ్రామాల్లో జైశ్రీరామ్ నామస్మరణతో జై బజరంగభలి నినాదంతో మారుమోగిపోయింది.శ్రీ రామ భక్తుడు అంజినీ పుత్రుడు హనుమాన్ జయంతి ఉత్సవాలను పెనుబల్లి మండలంలో అత్యంత వైభోగవేతంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో, వి ఎం బంజర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే శ్రీరామ బంటుకి జలాభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారులు పవనసుతునకు మాలలతో ప్రత్యేక అలంకరణ కావిమాచారు. ఆంజనేయస్వామి దేదీప్యమానంగా వెలుగుందుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండే హనుమాన్ చాలీసా పట్టించి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఇరు గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి పవనసుతుడని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అనంతరం భక్తులకు అన్న మహాప్రసాదాన్ని ప్రారంభించారు. పొన్నగంటి వినాయక ప్రసాద్, ఇందిర దంపతులు వారి చిన్న కుమార్తె నాగ దీప్తి, అల్లుడు కడియాల రాజేష్ లు ఆలయ ముఖ మండప నిర్మాణానికి రూ. 2 లక్షలు విరాళంగా అందించారు. అన్నదానానికి రూ.1 లక్షలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కల్లూరు గాయత్రీ కోచింగ్ సెంటర్ 3 విద్యార్థులు హవా



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 1 :**
తెలంగాణ రాష్ట్రంలో టి జి టి డబ్ల్యూ ఆర్ . సైనిక్ స్కూల్ సమస్త ఈ ఏడాది ఏప్రిల్ ఏడవ తారీఖున నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 13 మంది విద్యార్థులు సీటు సాధించగా, వీరిలో కల్లూరు గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థులు ముగ్గురు సీట్లు సాధించారు. సీట్లు సాధించిన వారిలో కల్లూరు కాకతీయ షుగర్స్ కాలనీకి చెందిన భూక్య విగ్నేష్ మర్లకుంటకు చెందిన కంచర్ల ఫిలిప్ తిరుపతిరావు, భూక్య శ్రీ హర్ష లు సీట్లు సాధించారు. విద్యార్థులను కల్లూరు గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గురుకుల ఈశ్వరరావు అభినందించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిర పట్టణం, మండల పరిధిలో పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.మధిర పట్టణంలోని దివ్య శిరిడి సాయి మందిరం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ లలిత లక్ష్మీ పారాయణ భక్త బృందం విజయవాడ వారిచే హనుమాన్ చాలీసా మరియు భక్తి పాటలు నిర్వహిస్తున్నారు. మధిర వర్తక సంఘం లోనీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా అన్న గోవిందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆత్కూరు శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. మడపల్లి గ్రామంలోని పంచ ముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో అనుమతి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. అన్ని ఆలయాల్లో స్వామివారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వ ర్యంలో పూజలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.







# కౌశిక్, కార్తీక్ కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



వైరా. రూరల్ సూర్య న్యూస్: ఇటీవల కోదాడ దగ్గర జరిగిన రోడ్డు యాక్సిడెంట్ లో ఒకే కుటుంబానికి చెందిన 6 గురు మృతి చెందిన సంఘటనతో అనాథలుగా మారిన మృతులు కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతుల కుమారులు కౌశిక్, కార్తీక్ మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. బోనకల్ మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నల్లమల్ల చంద్రరావు, నల్లమల్ల మాణిక్యం, నల్లమల్ల కృష్ణరాజు, నల్లమల్ల స్వర్ణకుమారి తోపాటు మరో ఇద్దరు హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తుండగా కోదాడ దగ్గర రోడ్ యాక్సిడెంట్లు మృతి చెందిన సంఘటనలో అనాథలుగా మారిన చిన్నారుల విషయం బోనకల్ మనం రిపోర్టర్ మంద సత్యానందం తెలుసుకున్న వైరా పట్టణానికి చెందిన మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత శనివారం గోవిందపురం గ్రామంలోని వారి ఇంటి దగ్గరకు వెళ్ళి చిన్నారులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఆరుగురు చనిపోవడం చాలా బాధాకరమని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కౌశిక్, కార్తీక్ మరో ఇద్దరు పిల్లలను సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, శ్రేయోభిలాషులులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం). గోవిందాపురం(ఎల్)గ్రామ శాఖ సెక్రెటరీ కోట కాటయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్, బిఆర్ఎస్ నాయకులు జెడ్.ఎమ్ వీరబాబు, మనం రిపోర్టర్ మందా సత్యానందం, కొత్తపల్లి జాను, వారి కుటుంబ సభ్యులు నల్లమల్ల పరుశు రాం, నల్లమల్ల రమేష్, కిట్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవితేజ ప్రసన్న వివాహ వార్షికోత్సవ వేడుకలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 1 :** మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన కల్లూరు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు, పాలెపు రామారావు తన సతీమణి పాలెపు రామారావు కుమారి దంపతుల ప్రథమ కుమార్తె చిరంజీవి జాస్తి ప్రసన్న, రవితేజ ల మొదటి వివాహ వార్షికోత్సవ వేడుకలను చెన్నూరు గ్రామంలో పాలెపు యువ సేన ఆధ్వర్యంలో వారి వివాహ్ వార్షికోత్సవ వేడుకలను వారు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా, వారి వివాహ



వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా గ్రామంలో అభిమానులు బారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారి ఇరువురు దంపతులకు గ్రామంలో ప్రత్యేకంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు గ్రామ పాలెపు అభిమానులు పాలెపు యువసేన సభ్యులు గ్రామ ప్రజలు పాలెపు రామారావు అభిమానులు, బి ఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంపు



సూర్య ప్రతినిధి ఖమ్మం. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నిర్వహించిన సమ్మర్ కరాటే కోచింగ్ క్యాంప్ శనివారం ముగిసింది ముగింపు సందర్భంగా విచ్చేసిన డి ఎస్ డి ఓ సునీల్ కుమార్ ఖమ్మం డిస్ట్రిక్ట్ డిఇఓ కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహుకరించారు
ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్య సంఘ పట్టణ ఆధ్వర్యంలో అధ్యక్షులు రేగూరి హనుమంతరావు అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. భక్తుల అందరి సమక్షంలో పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్,పట్టణ కార్యదర్శి కొత్త వేణు బాబు, ఎంపీటీసీలు రేగూరి వాసవి, దోసపాటి కల్పన,కమిటీ సభ్యులు కొత్త అరుణ, దోసపాటి ఉషారాణి,గేల్లా ఉమారాణి,అత్తులూరి సుబ్బయ్య,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రం కు చేరుకున్న పాఠ్యపుస్తకాలు

### బడిబాటలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ కి ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం కు చేరుకున్నాయి. పాఠ్య పుస్తకాలతో పాటు, నోట్ పుస్తకాలు కూడ చేరుకున్నాయి.మండలం లోని 60 పాఠశాలలకు 16,500 పాఠ్యపుస్తకాలు, 12,500 నోట్ పుస్తకాలు మండల కేంద్రంకు చేరుకున్నాయి.మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 3,400 మంది విద్యార్థులు ఉన్నారు.వీరికి బడులు ప్రారంభం కంటే ముందుగానే వారికి అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 3 నుంచి జరిగే బడిబాట కార్యక్రమంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.పాఠ్య పుస్తకాలను మండల విద్యాశాఖాధికారి బీ.రాములు సమక్షంలో విద్యా వనరుల కేంద్రం లో భద్రపరిచారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ప్రసాదు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన యువకుడు వ్యవసాయ బావిలో మృతి

### మృతుడు తిరుపతి జిల్లావాసి





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ): బతుకు దెరువు కోసం పొరుగు రాష్ట్రానికి వచ్చాడు. ఎండ తీవ్రతకు అతడి దృష్టి ఈత వైపుకు మరలింది. అనుకుందే తడవుగా స్నేహితుడితో కలిసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. ఈత కోసం బావిలోకి దూకి ప్రాణాలు కోల్పోయిన ఘటన శనివారం ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం, చిరునోముల రెవిన్యూ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బోనకల్, వత్సవాయి సరిహద్దు ప్రాంతంలో మొక్కజొన్న పీడింగ్ స్టాక్ పాయింట్ కొరకు భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పాయింట్ వద్ద పనులు చేసేందుకు గానూ ఆంధ్రా రాష్ట్రం తిరుపతి జిల్లా, ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామానికి చెందిన పానబాక నాగుర్(19) గత కొన్ని నెలల క్రితం వచ్చాడు. ఎండ వేడిమిని తట్టుకోలేక తనతో పాటు పని చేసే సహచరుడు సమద్ తో కలిసి దగ్గరలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. ఒకవైపు మిత్రుడు బైక్ పక్కన పెడుతుండగానే నాగూర్ బావిలోకి దూకాడు. అతడు నీటిలో మునిగి పోతుండగా ఒడ్డున ఉన్న సహచరుడు ఊతం అందించే ప్రయత్నం చేసినా అందుకోలేక పోయాడు. బావి లోతు ఎక్కువగా ఉండటంతో నీట మునిగి మృతి చెందాడు. సమాచారం పోలీసులకు అందించగా మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## రజక సంఘం అధ్యక్షులు రేగళ్ల కృష్ణ మృతి

### సంతాపం తెలిపిన రజక సంఘం నేతలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండల కేంద్రంలో పెనుబల్లి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రామ అధ్యక్షుడు రేగళ్ల కృష్ణ మృతి చెందాడు. మృతుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. రజక వృత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు సత్తెనపల్లి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి పంతంగి వెంకటేశ్వరావు కృష్ణ పార్టీ వాదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారం కొరకై సంఘ నిర్మాణం కోసం పని చేసిన కృష్ణ మరణం రజక సంఘానికి తీరని లోటని అన్నారు. రేగళ్ల కృష్ణ కుటుంబానికి జిల్లా కమిటీ తరపున సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల నాయకులు రేగుముడి అప్పారావు, దేవరకొండ వెంకట్రావు, రేగుమూడి బాలకృష్ణ, కణతాల వెంకటరమణ, నరేంద్ర, నివాళులు అర్పించారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ, ఫోన్ ద్వారా సంతాపం తెలియజేశారు

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :-ముదిగొండ గ్రామం హైస్కూల్ కాలేజీ వాటర్ ట్యాంక్ పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన దిమ్మె వద్ద గడ్డి మేస్తున్న ఆవు షాక్ గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఘటనపై ముదిగొండ వాసులు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. కంచె ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని వాపోయారు. అనేకసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి అనేకసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం కారణమే వింతటికి ప్రమాదాలు గురవుతున్నాయని గ్రామస్తులు రైతులు ఆందోళన వ్యక్తంచేశారు.ఆవు రూ.80వేలు విలువ చేస్తుందని పోనుకుల సుధాకర్ వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ రైతులు మర్లపాటి వెంకటేశ్వరరావు ,పుచ్చకాయల అప్పాలు, మల్లారపు వెంకటేశ్వర్లు, మందరపు వెంకన్న , రెడ్డబోయిన నాగేశ్వరరావు, దరగయ్య, పోనుకుల కొటేష్ ,మందరపు పిచ్చయ్య, తేరాల రామారావు, హరికృష్ణ, పురిమెట్ల సాయి, బోళ్ల నాగరాజు ,నరేష్, మల్లారపు వీరబాబు, బోడ వెంకట్ తదితరుల డిమాండ్ చేశారు.ఆందోళన చేస్తున్న సంఘటన స్థలానికి విద్యుత్ అధికారి ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు, ఫోర్ మెన్ శ్రీనివాస్, పశువుల డాక్టర్ అశోక్, గ్రామపంచాయతీ సెక్రెటరీ సంపత్, విద్యుత్ జేఎల్ఎం సుధాకర్, నష్టపరిహారం దానికోసం సహకరిస్తామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది.

## శివపార్వతుల శాంతి కళ్యాణం తో ముగిసిన మహాచండియాగం



వైరా.సూర్యమేజర్ న్యూస్: వైరా శిరిడి సాయి మందిరం వద్ద మూడు రోజులుగా మహా చండీయాగం శ్రీ శివపార్వతుల శాంతి కల్యాణం మహోత్సవంతో ముగిసింది. మూల మంత్ర హోమాలు శాంతి హోమాలు సంపూర్ణ పూర్ణాహుతి అవభృద స్థానంతో అర్చకులు వేద ఆశీర్వచనంతో శ్రీ రుద్ర సహిత శత చండి పూర్వక పంచాయతన యాగం ముగిసింది. మూడు రోజులుగా చండీయాగంలో పాల్గొన్న 18 మంది జంటలకు బుద్విక్ సన్మానం తో దీక్షా విసర్జనతో ముగిసింది అనంతరం మహామంత్ర తో కూడిన చిత్రపటాలను భక్తులకు బహుకరించారు. అనంతరం నిర్వాహకులు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులుగా శ్రీ రుద్ర సహిత చండీయాగం లో 15 మంది బ్రాహ్మణ అర్చకులు పాల్గొన్నారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జరిగిన కార్యక్రమంలో మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు ట్రెజరర్ లగడపాటి బోస్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గా ప్రసాద్ చిట్యాల పుల్లయ్య 5వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత నూకల అన్నపూర్ణ గజ్జలకృష్ణ మూర్తి నూకల వాసు రంగా సత్య నారాయణ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ క్రాస్ రోడ్ ను తీర్చిదిద్దుతా..



ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్

ప్రజల పరిష్కారానికై ప్రతి గ్రామ సమస్యల పై మాట్లాడుకుందాం రండి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఎదులాపురం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ మరియు సహకార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరించడానికి తోడ్పడతానని ఖమ్మం రూరల్ లోనే వరంగల్ క్రాస్ రోడ్ ను అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మద్ది మల్లా రెడ్డి, ధరవత్ రామ్మూర్తి నాయక్, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి, మండల నాయకులు బండి జగదీష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,మాజీ సర్పంచ్ చెరుకుపల్లి భాస్కర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎన్ పీ చారి, కళ్ళెం శేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని పలు గ్రామాలలో భక్తులు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక భక్తాంజనేయ దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే దేవాలయానికి చేరుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జై హనుమాన్ ,శ్రీరామ నామస్మరణలతో ఆలయ ప్రదక్షిణలు గావించి నిష్ఠతో వాయు పుత్రుని పూజించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బొమ్మకంటి అనంత రంగారావు, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, గంగుల నాగేశ్వరరావు, గంగుల పుల్లయ్య గంగుల పిచ్చేశ్వరరావు, మరీదు రామారావు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనం చేజింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదం

### గాంధీపురం సమీపంలో రెండు వాహనాల ఢీ..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్1)స్మగ్లింగ్ కారుగా అనుమానించి దానిని వెంటపడి చేజింగ్ చేస్తున్న ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు వాహనం అదేవాహనంను ఢీ కొట్టి ఘటన కారేపల్లి మండలం గాంధీపురం రైల్వే గేటు సమీపంలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాతపాల్వంచకు చెందిన మేడేపల్లి విజయ్‌కుమార్ తన కారులో హైదరాబాద్ కు వయా ఇల్లందు మీదిగా వెళ్ళుతున్నాడు. ఇల్లందు సమీపంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వాహన తనీఖీలు చేస్తున్నారు. ఆదే క్రమంలో వచ్చిన విజయ్‌కుమార్ కారు వేగంగా వేళ్తుండటంతో అనుమానం వచ్చి ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు దానిని వెంట పడి చేజింగ్ చేస్తున్నారు. విజయ్‌కుమార్ కారు గాంధీపురం రైల్వే గేటు వద్ద రాగానే రైల్వే గేటు మూసి వేసి ఉండటంతో గేటు తీయటానికి చాలా అలస్యం అవుతుందని అక్కడి వారు తెల్పటంతో త్వరగా వెళ్లాలనే అలోచనలో కారును వెనుకకు తిప్పి గాదెపాడు అండర్ రైల్వే గేటు నుంచి గాంధీపురం రావటానికి కారు పోనిస్తుండగా ఎదురుగా అడ్డుగా వచ్చిన ఎన్‌పోర్స్‌మెంట్ వాహనం కారును ఢీ కొట్టింది. ఈప్రమాదంలో రెండు వాహనాల ముందు భాగం దెబ్బతిన్నాయి. వెంటనే ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు కారులో ఉన్న విజయ్‌కుమార్‌ను నిర్భంధించి, కారులో తనిఖీ చేయగా దానిలో ఎలాంటి స్మగ్లింగ్ వస్తువులు లభించలేదు. తమ వాహనాన్ని ఢీకొట్టారంటూ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు విజయ్‌కుమార్‌పై పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుడు సైతం తన కారును ఢీకొట్టటమే కాక నిర్భధించి ఇబ్బందులు పెట్టారని పోలీసులకు పిర్యాదు చేశాడు.

## సామ్యాతండా హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

### మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్1)మండలం సామ్యాతండాలోని స్వయంభు అంజనేయస్వామి21 మెట్ల ఆలయంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం పూజలు చేశారు. హనుమాన్ జయంతి కావటంతో గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో పర్యటించిన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్, సోసైటీ డ్కెరక్టర్ బానోత్ హిరాలాల్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, వాంకుడోత్ గోపాల్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్, మైనార్టీ సెల్ నాయకులు గౌసుపాషా,షంషుద్దీన్,నాయకులు సట్టు వీరభద్రం, భూక్యా రాంచందర్, గమిడి నర్సింహారావు, బోడా రవి,నాగవేణి, బానోత్ రాందాస, వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## అవిర్భావ దినోత్సవ వేడుకల్లో సండ్ర,తాతా మధు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు ,సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. కే.సి.ఆర్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వేడుకల ముగింపు కార్యక్రమం హైద్రాబాద్ లోని గన్ పార్క్ వద్ద గల అమరుల స్థూపం వద్ద నిర్వహించగా, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య హజరై అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అన్ని రంగాలను అభివృద్ధి చేసుకొని దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. కెసిఆర్ పిలుపునిచ్చిన దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన వేసవి బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా శిబిరం

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గత నెల 1వ తేది నుంచి కొనసాగుతున్న బాల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణా శిబిరం శనివారంతో ముగిసింది .మొత్తం 33 మంది క్రీడాకారులు శిక్షణ పొందారు. గత రెండు దశాబ్దాలుగా బోనకల్లో జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు ప్రత్యేక మెళకువలను నేర్పుతున్న ఈ శిక్షణ రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో క్రీడాకారులు సత్తా చాటేలా ఉపయోగపడనుంది. గత రెండు నెలలుగా కోచ్ అమరేసి లింగయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నా ఆట పై ఉన్న ఆసక్తితో క్రీడాకారులకు శిక్షణను కొనసాగించారు. సీనియర్ క్రీడాకారులు సిహెచ్ జగదీష్ , తంగెళ్ళ ఉపేంద్ర, బీ ఉపేంద్ర, బి.గోపీ, సి హెచ్ శశిధర్ పర్యవేక్షణలో శిక్షణా శిబిరాన్ని కొనసాగించారు. శిక్షణ పొందిన క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో అడనున్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో మీరు పడ్డ కష్టానికి కృతజ్ఞతలు

**ఇందిరమ్మ రాజ్యం రావాలని తెలంగాణ లో ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకొన్నారు రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**



ఖమ్మం, (సూర్య బ్యూరో):పార్లమెంటు ఎన్నికల్లో మీరు పడ్డ కష్టానికి కృతజ్ఞతలు అని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు శనివారం రూరల్ మండలంలో పర్యటించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం రావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రభుత్వం ని తెచ్చుకున్నారన్నారు.మీ కష్టంతోనే ఇంత ఉన్నతమైన పదవిలో ఉన్నానని పేర్కొన్నారు.పేదవారికి అవసరమైన రెండు పోర్టు పోలియోల్లో ఉన్నానని,పేదల ప్రభుత్వం లో ప్రజలు కోరిన కోరికల్లో అన్నింటినీ నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో పేదవారి కలలు కలలు గానే మిగిలాయనీ,పాలేరు నియోజకవర్గం నా సొంత ఇల్లు అని తెలిపారు.మీ రుణం తీర్చుకునే అవకాశం భగవంతుడు నాకు ఇచ్చాడని, సంవత్సరంలో నే పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో పేరు అడ్డంపెట్టుకుని సంస్థలకు ఆస్తులు పోయాయన్నారు.- ప్రభుత్వ ఆస్తుల చుట్టూ ప్రహరీ కట్టించి వాటిని రక్షిస్తామని అన్నారు.రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఇళ్ళు పూర్తి చేస్తే పాలేరు ప్రజలకు మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేయడం నా లక్ష్యం అని పేర్కొన్నారు.ప్రభుత్వ స్థలాలు అన్నీ బయటకు తీయించి అర్హులైన వారికి ఆ స్థలాలు ఇస్తామన్నారు.గడిచిన పది సంవత్సరాల్లో ఒక్క రేషన్



కార్డు ఇవ్వలేదని త్వరలోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు.తప్పకుండా మీ కష్టాలలో పెద్ద కొడుకుగా ఉండి పనిచేస్తానని పేర్కొన్నారు

# ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించిన రెవెన్యూ మంత్రి





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ ఉన్న గ్రామాల అభివృద్ధి జరిగినప్పటికీ తెల్దారుపల్లి గ్రామంలో అభివృద్ధి జరగలేదు గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం చేయాల్సి ఉంది.- త్వరలోనే గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం చేయిస్తాం.- పాలేరు నియోజకవర్గంలో మొదట విడతగా కొన్ని ఇళ్ళు ఇస్తాం- రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.గంజాయి విషయం లో పోలీసులు ఉక్కు పాదం మోపాలి గంజాయి అమ్మే వారు ఎంత పెద్ద వారైనా పీడీ యాక్ట్ పెడతాంగంజాయి,మత్తు పదార్థాల కు యువకులు బానిసలు కాకూడదు..

## టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) రాష్ట్ర మహాసభల వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):టి.యు.డబ్ల్యు.జే.(ఐ జేయు) రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రూపొందించిన వెబ్సైట్ ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ,గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈనెల 18 , 19,20 వ తేదీల్లో టి.యు.డబ్ల్యూ.జే.(ఐ.జే.యు) రాష్ట్ర మూడవ మహాసభలు ఖమ్మంలో నగరం లో అట్టహాసంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించగా ఆ వెబ్సైట్ ను శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మహాసభల సందర్భంగా వివిధ మాధ్యమాల్లో సభల విజయవంతానికి సంబంధించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జర్నలిస్టు మహాసభల ను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గస్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్తగూడెం లో పెద్ద ఎత్తున ఒక సెమినార్ నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలన్నింటినీ ఎప్పటికప్పుడు వెబ్సైట్లో అప్డేట్ చేస్తారు.ఈ వెబ్సైట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రాంనారాయణ, టి.యు .డబ్ల్యు.జె (ఐజేయు) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి జిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు , కనకం సైదులు,జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు , భూపాల్ , యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు , చెరుకుపల్లి శ్రీనివాస్
జిల్లా నాయకులు ఎస్.కె మొహిద్దిన్, నామ పురుషోత్తం , జనార్ధన చారి, తాళ్లూరి మురళీకృష్ణ, మేడి రమేష్ ,ఆనంద్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు. వెబ్సైట్ ఐ డి https://tuwjiju.blogspot.com

## ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్షా కేంద్రం మార్పు

**పార్లమెంటరీ ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా**

**శ్రీచైతన్య కళాశాల నుండి దరిపల్లి కి మార్పు**

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో): స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 4న జరుగుతున్న దృష్ట్యా ఈ నెల 3, 4వ తేదీలో జరగాల్సిన జేఎన్టీయూ చివరి సంవత్సరం సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని ఖమ్మం రూరల్ మండల పరిధిలో గల దరిపెల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కి మార్చినట్లు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష రాసే స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కాలేజ్, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, బొమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల యజమాన్యాలు, విద్యార్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. మిగతా పరీక్షలు యధావిధిగా శ్రీ చైతన్య కాలేజీలోనే జరుగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం

**సీల్ కి బెల్టు ధరించడంతో తప్పిన ప్రాణాపాయం**



ఎనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండలంలో రోడ్డు ప్రమాదం సంబంధించింది. భద్రాచలం నుండి విజయవాడ వెళుతున్న కారు రోడ్డు ప్రమాదానికి గురై కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. కారులో ప్రయాణిస్తున్న కృష్ణాజిల్లా కోదూరుకు చెందిన ప్రసాద్ దంపతులు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ఇటువంటి గాయాలు కాలేదు. పెనుబల్లి మండలం బయ్యనగూడెం గ్రామం వద్ద తిరువూరు నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం బయన్నగూడెం వస్తున్న ముగ్గురు యువకులు డివైడర్ యూటర్న్ తీసుకునే సమయంలో కారుకి బైక్ అడ్డుగా రావడంతో కారు వెనుక భాగం బైక్ను తాకడంతో కారు అదుపు తప్పి డివైడర్ పైన గ్రిల్స్ ఢీ కొట్టి కారు ముందు భాగం ధ్వంసం అయింది. బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు కూడా గాయాలు ఎటువంటి గాయాలు అవకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతోస్థానిక ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. కేవలం సీట్ బెల్ట్ ధరించడం వల్లే ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు పేర్కొన్నారు.

## తుమ్మల క్యాంపు కార్యాలయంలో నేడు రాష్ట్ర ఆవతరణ వేడుకలు..



**సూర్య ప్రతినిధి ఖమ్మం** జూన్ -2న తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్నారు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కలదు..ఈ వేడుకల్లో ఖమ్మం పట్టణ కార్పొరేటర్లు,డివిజన్ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, రఘునాథపాలెం మండలానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కార్యాలయ వర్గాలు విజ్ఞప్తి చేశాయి

## అగ్రహారం లో దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు

ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ అగ్రహారం గేట్ ప్రాంతంలో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడి మరి కొంతమందిపై దూషణలకు పాల్పడిన పల్లపు వెంకన్న, అతడి భార్య, కుమార్తె పై ఖమ్మం అర్బన్ పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేశారు.. వివరాల్లోకి వెళితే.. స్థానికంగా నివాసం ఉంటున్న బండారు ఏడుకొండలు ఇంటికి శుక్రవారం రాత్రి పల్లపు వెంకన్న ఫుల్లుగా మద్యం తాగి వచ్చి దుర్భాషలాడుతూ ఘర్షణకు దిగాడు. మద్యం మత్తులో ఉన్నావని, ఇక్కడి నుంచి వెళ్లాలంటూ స్థానికులు వారిస్తున్నా అతడి భార్య సులోచన, కుమార్తెను అక్కడికి రావాలంటూ ఫోన్ చేసి చెప్పడంతో, వారు కూడా అక్కడికి వచ్చి బూతులు తిడుతూ ఘర్షణకు దిగారు. ఇంటిపై రాళ్లు వేసేందుకు ప్రయత్నించగా మధు అనే వ్యక్తి వారిని వారించేందుకు అడ్డు వెళ్లగా అతడి తలకు, ఛాతిపై, ఒంటిపై గాయాలయ్యాయి. మరో రెండు గంటల పాటు పల్లపు వెంకన్న, అతడి భార్య సులోచన, కుమార్తె యశ్వంతి లు తీవ్ర వీరంగం సృష్టించారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించగా విచారణ చేపట్టిన ఖమ్మం అర్బన్ ఎస్ఐ వీరేందర్ క్రైమ్ నెంబర్ 304, సెక్షన్ 324, 294(%డీ),506, %ఆర్/డబ్ల్యూ ఐపీసీ కింద పల్లపు వెంకన్న, సులోచన, యశ్వంతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు







**సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం ప్రభాత్ టాకీస్ రోడ్డు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు మరియు విఘ్నేశ్వర పూజ, కలశాలతో విశేష పంచామృత రసాభిషేకం, విశేషాలం కరణ, సిందూరపూజ, నాగవల్లిదళర్చన , మంగళ నీరాజనం మంత్రపుష్పము, హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రుల య్యారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ప్రారంబి,ంచారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ గట్టు హరీష్ శర్మ మరియు విష్ణుశర్మ, వంశీకృష్ణ, శ్రీనివాస్, అనిల్ కుమార్, శ్రీకాంత్ దత్తు, నరేష్, సుధాకర్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో హనుమాన్ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి లోని బైరాగి గుట్ట వద్ద నున్న దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేల్పుల గోపినాథ్-కృష్ణవేణి దంపతులు పవన కుమార్-నందిని, వెంకటరామకృష్ణ-శైలజ దంపతులు వెయ్యి మంది కి అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.శ్రీ కోనేరు ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేగూరి హనుమంతరావు, చంద్రశేఖర్, ఎంపీటీసీలు వాసవి,కల్పన.కొత్తా కరుణ, ఉషారాణి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నామ తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**-పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
**-చరిత్ర ఉన్నాళ్లు కేసీఆర్ ప్రజల గుండెల్లో పదిలం**
**-తెచ్చుకున్న తెలంగాణాను కాపాడుకోవాలి**
**-కేసీఆర్ కు అండగా నిలవాలి**
**-బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపు**



**ఖమ్మం, జూన్ 01 : సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో అంతా పాల్గొని భాగస్వాములు కావాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమించి, సాధించుకున్న తెలంగాణాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి, తెలంగాణాను సాదించుకున్నామని, గత పదేండ్లలో ఎంతో ప్రగతి సాదించుకున్నామని ప్రజల జీవితాల్లో కూడా సమూల మార్పులు తీసుకురావడమే కాకుండా ప్రతి తెలంగాణా బిడ్డ సగర్వ%శీ%గా చెప్పుకునేలా రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా చేసుకున్నామని చెప్పారు.దేశం గర్వించేలా కేసీఆర్ తెలంగాణా ను అన్ని విధాలా అభివృద్ధి చేశారని అన్నారు. కష్టపడి సాధించుకుని, అభివృద్ధి చేసుకున్న తెలంగాణాను విచ్ఛిన్న %శీ% కాకుండా జాగ్రత్త పడాలని, కేసీఆర్‌కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.తెలంగాణా కల సాకారం చేసుకుని,బంగారు తెలంగాణా గా రుదిద్దిన కేసీఆర్ చరిత్ర ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటారని నామ స్పష్టం చేశారు.

# మండలంలోని అన్ని దేవాలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మీనవోలు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో, బనిగండ్ల పాడు- బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల మధ్యన ఉన్న అంజనాద్రి గుట్టపై, బనిగండ్లపాడు గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకులను ఆలయ అర్చకులు వేదాంతం రాధాకృష్ణమాచార్యులు, కాశవఝుల.రాము,కాశవఝుల నరసింహామూర్తి,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ముందుగా స్వామివారిని పంచామృతాలతో, తమల పాకులతో అభిషేకించి పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం, కోసం ఎన్నారైలు కొలిపాక సాంబశివరావు, చంద్రావతి వారి కుమారుడు,కోడలు కొలిపాక గోవిందరావు అరుణ 25 లక్షల రూపాయలు అందజేస్తామని కమిటీ సభ్యులకు తెలిపారు.. ఈ





సందర్భంగా ఆలయ అర్చకులు వేద రాధాకృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈరోజు వైశాఖ బహుళ దశమి హనుమంతుడు జన్మించిన రోజని తెలిపారు.

హనుమంతుని తండ్రి పేరు కేసరి తల్లి పేరు అంజనాదేవి అని అన్నారు హనుమంతుడు అంజనాదేవి గర్భాన వాయుదేవుడు శివ తేజస్సును ప్రవేశపెట్టడం వలన జన్మించాడని అన్నారు హనుమంతుని శక్తి,అసమానమైన భక్తికి నిస్వార్థ సేవకు ప్రతీక అని శ్రీరామునికి గొప్ప భక్తుడని తెలిపారు.వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.శీలం నర్సింహారెడ్డి,పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు, మనవరాలు శీలం అంకాల రెడ్డి,మాధవి ఎన్నారైల సహకరంతో అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి పై చేస్తున్న విషప్రచారాన్ని ఖండిస్తున్నాం

**-ప్రజాదరణను ఓర్వలేకనే పసలేని ఆరోపణలు, -ప్రజాక్షేత్రంలో వచ్చి మాట్లాడాలని సూచన**
**-సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.పిడమర్తి రవి. వక్కలగడ్డ చంద్రశేఖర్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ ప్రజాబంధువు, అందరివాడు పొంగులేటి శ్రీనన్న పై ఇటీవల కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని,శ్రీనన్న అంటేనే కుల,మతాల రహితంగా అందరినీ ఆదరించి,కుటుంబంలో ఒక సభ్యునిగా గౌరవించే వ్యక్తి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిడమర్తి రవి, వక్కల గడ్డ చంద్రశేఖర్ .అన్నారు.ఆయనకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని కొందరు కోవర్టులు,తల్లిపాలు తాగి, రొమ్ముగుద్దె చిల్లర నాయకులు, ఫేక్ పేర్లతో, కొన్ని కులాలపేర్లు పెట్టి, శ్రీనన్నను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని,ఆయన ఎటువంటివారు ,ఆయన వ్యక్తిత్వం తెలిసినవారందరికీ తెలుసునని అన్నారు.అన్నా అంటే నేను ఉన్నాను అని పలికే మహెూన్నతమైన వ్యక్తి అని,ఆపదలో ఆపద్బాంధవుడుగా ఉన్న వ్యక్తిపై నీచపు ఆరోపణలు మానుకోవాలని తెలిపారు. శ్రీనన్న పై జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ, దమ్ము, ధైర్యం ఉంటే, పబ్లిక్ గా వచ్చి వారు చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని,నోరును అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.వారిపై లీగల్ గా చర్యలు తీసుకొనే విధంగా వచ్చే వరకు తెచ్చుకోవద్దని,ఇటువంటి ఆరోపణలు పుణరావృతం కాకుండా సూచుకోవాలని వారిని కోరారు.

# ఉపాధిలో తప్పులను క్షమించేది లేదు

**–డీఆర్డీవో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో తప్పులను క్షమించేది లేదని డీఆర్డీవో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం 15 వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభ ను నిర్వహించారు.తొలుత గ్రామపంచాయతీల వారీగా చేసిన పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ఆడిట్ సిబ్బంది అందించిన నివేదిక ను చదివి వినిపించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆడిట్ గ్రామ సభ ను నిర్వహించారు.పలు పంచాయితీలలో మస్టర్లు వేయటంలో తప్పులను గుర్తించారు.పలు చోట్ల ఒకరికి బదులు మరోకరు పనులు చేసిన తప్పులను గుర్తించారు.వివిధ తప్పుల కు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్స్.టెక్నికల్ అసిస్టెంట్స్ లకు రికవరి కి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో కూలీల సంఖ్యను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ గ్రామసభలలో ఏపీ డి శ్రీదేవి, రమేష్ మోహన్, నేలకొండపల్లి ఎంపీడీవో ఎం ఎర్రయ్య,ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత,ఈసీ శేషగిరిరావు టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య, నాగేందర్,పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్ కుమార్,బొళ్ల వీరబాబు,దేవేందర్, శ్రీనివాసరావు,మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్స్ తిగుళ్ల భాస్కర్,ఉపేందర్,బీమాల కిషోర్,ఆదెమ్మ రాంబాబు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి నివేదికల పై సర్వే



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత ప్రభుత్వం హాయంలో పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనుల పై నివేదిక ను తయారు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పనులు ఏ దశలో ఉన్నాయి.వాటి పరిస్థితి ఏంటీ అనే విషయాల పై క్షేత్ర స్థాయి లో పరిశీలించి నివేదిక ను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య సమగ్రంగా సర్వే చేపట్టారు. శనివారం పంచాయతీల వారీగా సమగ్ర సమాచారం ను సేకరిస్తున్నారు. గ్రామాలలో 2022–23 లో జరిగిన అభివృద్ధి, కేటాయించిన నిధులు, వాటి పనులు తదితర వివరాలను సేకరిస్తున్నారు. మొత్తం 9 విభాగాల నుంచి వివరాలు సమగ్రంగా క్షేత్ర స్థాయిలో తీసుకుంటున్నారు. అంగన్వాడీ లు,ప్రభుత్వ పాఠశాలలు,రహదారులు, మంచినీరు,మురుగునీరు కాలువలు,ఆరోగ్య ఉప కేంద్రాల పనితీరు ఇలా గ్రామంలో ఉండే ప్రతీ ప్రభుత్వ శాఖల నుంచి అభివృది పె పరిస్థితి తదితర పనుల పై నివేదిక ను తయారు చేస్తున్నారు. ఏ గ్రామపంచాయతీలో ఈ శాఖ నుంచి అభివృద్ధి చెందింది తిరిగి 2024 – 25 లో చేపట్టనున్న అభివృద్ధి పనుల కార్యాచరణకు ప్రభుత్వం నివేదికను కోరినట్లు తెలిసింది. దీంతో మండల స్థాయిలో ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు నివేదికలను క్షేత్రస్థాయిలో పర్యటించి ఇవ్వవలసిందిగా ప్రభుత్వం కోరింది.దీంతో సమగ్ర సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, కార్యదర్శులు బైరం దినేష్ కుమార్,బొళ్ల వీరబాబు,శ్రీనివాసరావు, మహేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన గొర్రెల స్కాం కేసుపై పూర్తి విచారణ చేపట్టండి

**– అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గత ప్రభుత్వం కురుమ యాదవుల సంక్షేమం కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లే చేపట్టి కురుమ యాదవులను మోసం చేసి గత ప్రభుత్వాధికార పార్టీ నాయకులు, అధికారులు, దళారులతో కుమ్మక్కై గొర్రెల పంపిణీ చేయకున్న ను చేసినట్టుగా వెబ్ సైట్ లో చూపించి భారీ ఎత్తున స్కామ్ చేసిన వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, కురుమ యాదవలకు న్యాయం చేయాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నాడు పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్ సి డి సి పథకాన్ని కెసిఆర్ దారి మళ్లించి గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టి, రాష్ట్రంలోని ప్రతి యాదవునికి ఇస్తానని మాట ఇచ్చి చివరకు 50 లక్షల మంది ఉన్న కురుమ యాదవులకు గాను కేవలం 7 లక్షల మందిని గుర్తించి అందులో కూడా కేవలం 3 లక్షల మందికి ఇచ్చి చేతులు దులుపుకొని, వాటిలో కూడా లబ్ధిదారులకు ఇచ్చినట్లుగా అధికార వెబ్ సైట్ లో చూపించి రకరకాల వాహనాలతో పంపిణీ జరిగినట్లుగా చూపించి కురుమ యాదవుల ఈరోజు పత్రికలలో 700 కోట్ల రూపాయలు డబ్బులు ను అక్రమం జరిగిందని ఏసీబీ అధికారులు తెలిపినట్లు పత్రికలలో వచ్చిందన్నారు.నాటి అధికార పార్టీకి మంత్రుల పేషీకి చెందిన అధికారులు అనధికారులు ఈ స్కాం లో పాలుపంచుకున్నారని, ఇప్పటివరకు కేవలం కొద్ది మందిని మాత్రమే అదుపులో తీసుకున్నారని, ముఖ్యంగా కీలక పాత్ర పోషించిన ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్ ను ఇంకా అరెస్టు చేయలేదని, అతనిని విచారించినట్లయితే గత ప్రభుత్వపు బడా నాయకులు ప్రమేయం బయటపడుతుందని, అతని ఇతర దేశాలకు పంపించడం జరిగిందని,ఈ కేసును ఇప్పుడు అదుపులోకి తీసుకున్న వారితో మాత్రమే పూర్తి చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నవని, పూర్తిస్థాయిలో నిష్పక్షికంగా జరపాలని, దీనిలో భాగస్వాములైన ఎంత పెద్దవారినైనా,

# దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం

**–సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఇండియా ఓటమికి మద్దతు ఇచ్చామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం రాత్రి సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం స్థానిక బోడెపూడి భవనంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. దేశంలో అన్ని రంగాల ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారించాలని, రైతులకు గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని భారత దేశంలో మరో స్వతంత్ర పోరాటం కనివిని ఎరుగని రీతిలో ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున సంవత్సరం కాలం పాటు రైతు ఉద్యమం జరిగిందని అన్నారు. రైతు ఉద్యమ ఫలితంగా బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంతవరకు అమలు చేయలేదని ఖండించారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరుగుతుందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ పెట్టుబడిదారులకు కారుచౌకగా కట్టబెడుతూ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను వలన అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, ఇండియన్ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ దేశ ప్రజానికానికి పిలుపునివ్వడం జరిగిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇండియా కుటమికి మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, మండల కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, సంక్రాంతి నరసయ్య, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహన్ రావు రాచబంటి బత్తీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించటం చాలా సంతోషం

**–ఉద్యమకారులను గుర్తించి సన్మానం చేయటం మర్చిపోలేను**

**–తెలంగాణ ఉద్యమకారుడు తెల్లగొర్ల లింగస్వామి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ గుర్తించటం చాలా సంతోషంగా ఉందని ఆ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు తెల్లగొర్ల లింగస్వామి పేర్కొన్నారు.మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహిత లింగస్వామి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టి,అవమానాలు, కేసులు,పోలీసుల దెబ్బలను తిని రాష్ట్రం ను సాధించుకున్నట్లు తెలిపారు.ఉద్యమకారుల ను గుర్తించి సన్మానం చేయటం మరిచిపోలేని విషయం అన్నారు.ఈ



కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,డీసీఎంఎస్. డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి,సొసైటీ చైర్మన్ సైదారెడ్డి,పార్టీ నాయకులు నంబూరి సత్యనారాయణ,మరికంటి రేణుబాబు.మాదాసు ఆదాం,అమరగాని యల్లయ్య పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో నీటి పంపు ఏర్పాటు

**-మున్సిపల్ కమిషనర్ కి ధన్యవాదాలు**

**-మాచర్ల రాజకుమారి**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని 16వవార్డురాజీవ్ గృహకల్పనందు ఎండాకాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం నీటి పంపు ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ కమిషనర్ కి 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా వార్డు ప్రజల అందరి తరపున పవన్ కుమార్, రాజు ,రాము శ్రీనివాస్ వెంకటలక్ష్మి, లక్ష్మీ, మానస, మంగా, కుమార్ వార్డు ప్రజలు తదితరులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవు

**- ఎస్ఐ రాజేందర్**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం కరకగూడెం మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. నూతన వాహన చట్టం ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే భారీగా జరిమానాలు విధిస్తామని, తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు పోలీస్ తనిఖీలు చేపడతామన్నారు.

## ఎండ దెబ్బకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు మృతి

**-సింగరేణి కాంటాక్ట్ కార్మికుడంటే ఇంత నిర్లక్ష్యమా**

**-కాంట్రాక్టు కార్మికుడు విధుల్లో మృతిచెందితే పరమర్శించిన నాధుడే లేడు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ తిలక్ నగర్ గ్రామ నివాసి మాజీ వార్డు నెంబర్ శివకుమార్ తండ్రి అంతడుపుల శంకర్ గురువారం విధుల్లో భాగంగా బఫెర్స్‌ని తయారు చేయడంకు వెళుతుండగా మార్గ మధ్యలోఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్ తరలించడం జరిగింది. పరిస్థితి విషమించడంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కు శుక్రవారం తరలించిన కుటుంబ సభ్యులు. శనివారం ఉదయం అనుకోని రీతిగా ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందిన అంతడుపుల శంకర్. మృతదేహాన్ని తిలక్ నగర్ వారి నివాసానికి తీసుకురావడం జరిగింది. ఆదివారం వారి అంత్రక్రియలు ఫైవ్ ఇంక్లైన్ మాయాబజార్ లో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేసినారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయట ఎవరూ తిరగవద్దని ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పలువురు సూచించడం జరిగింది. ఎండ తీవ్రతతో కాంట్రాక్టు కార్మికులకు రక్షణ కరువైంది . రక్షణ చర్యలు చేపడితే ఇటువంటి సంఘటనలు జరగాక పోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అప్పటికి కాంట్రాక్టర్ స్పందించి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



## సింగరేణి సీఎండీ బలరామ్ కు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

**-సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూ కరణ**

**-ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ చైర్మన్ , ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తరపున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు.ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు.ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు రూ 35,700 కోట్ల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024ను" బహుకరించడం జరిగింది.అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజిఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.




## ఇల్లందు సిఎస్పి కి బొగ్గు రవాణాను కొనసాగించాలి

**-ఇల్లందు జిఎం పర్సనల్ కు ఐఎఫ్టియు వినతి.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- కోయగూడెం ఓసి నుంచి ఇల్లెందు సీఎస్పీకి బొగ్గు రవాణా తో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే బొగ్గు రవాణాను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఐఎఫ్టియు అనుబంధ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఇల్లెందు పర్సనల్ జిఎం మోహన్ రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా కోల్ ట్రాన్స్పోర్ట్ ఆగిపోవడంతో అందులో పనిచేస్తున్న కార్మిక కుటుంబాల జీవనం పోషణ భారంగా మారిపోయిందని లైన్ బండ్లు నడవలేని పరిస్థితిలో నెలవారి వాయిదాలు కట్టలేక కుటుంబ పోషణ భారంగా మారిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక సంవత్సరాలుగా బొగ్గు మీదనే ఆధారపడి లైను బండ్లు,టిప్పర్ల డ్రైవర్లు,క్లీనర్లు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు.ఈ మధ్యకాలంలో సింగరేణిలో ట్రాన్స్పోర్ట్ లో కొత్త టెండర్ వచ్చిందనే పేరుతో లారీ ఓనర్ల మధ్య వివాదంతో రవాణా ఆగి పోయిందని తెలిపారు.దీంతో కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు.ఈ సమస్యను సింగరేణి యాజమాన్యం పరిష్కరించి బొగ్గు రవాణాను యధావిధిగా కొనసాగించాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరావు,మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షుడు దుంపల మోహన్ రావు, ఇల్లందు బ్రాంచ్ అధ్యక్షులు పల్లి సుధాకర్, ఎస్సీసీ డబ్ల్యూ రీజియన్ కమిటీ సభ్యులు ఆదేర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరప పొట్టయ్య అమరత్వం హమాలి కార్మికులకు తీరని లోటు

**- మహమ్మద్ రాసుద్దీన్.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- మిల్లు హమాలీల కార్మికుల వేతనాలు హక్కుల సమస్యల పరిష్కారంలో ఇరప పొట్టయ్య అందరికంటే ముందుండేవాడని ఆయన మరణం హమాలీ కార్మికులకు తీరనిలోటని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులు మోకాళ్ళ రమేష్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి. రాసుద్దీన్లు అన్నారు. హమాలీ సీనియర్ కార్మికుడు ఇరప పొట్టయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం ఇల్లందు మండలం వేపలగడ్డ లోని స్వగృహానికి వెళ్లిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మోకాళ్ళ రమేష్, ఎండి. రాసుద్దిన్,రావురి ఉపేందర్ రావు, మొకాళ్ళ ముత్తయ్య, బుర్ర రమేష్ లు ఇరప పొట్టయ్య భౌతిక కాయం పై న్యూ డెమోక్రసీ ఎర్ర జెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ వర్కర్స్ యూనియన్ ను జిల్లా వ్యాప్తంగా విస్తరించడంలో ఇరప పొట్టయ్య అపారమైన విశేష కృషి చేశాడని తెలిపారు. చిరునవ్వుతో అందరితో కలివిడిగ ఉండే పొట్టయ్య కార్మిక సమస్యల పరిష్కారంలో అచంచలమైన దీక్షతో నిలబడి పోరాడెవాడని వారు తెలిపారు. అమరుడు పుట్టయ్య ఆశయాలను సాధించేందుకు యువత కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# చెరువుల మట్టి వదలడం లేదు...?



**-నీటి నిల్వలకు పొంచి ఉన్న ప్రమాదం...**
**-ఆందోళనలో రైతులు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలకు ఉపయోగపడాల్సిన వనరులను కొంతమంది కొల్లగొడుతున్నారు. నిబంధనలు తుంగలో తొక్కేసి చెరువుల్లో అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారు. రైతుల ముసుగులో కొంతమంది రాజకీయ శక్తుల అండదండలతో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అక్రమార్కులు ఇష్టం వచ్చిన రీతిలో యంత్రాలతో చెరువులను తవ్వేయడం వలన నీటి నిల్వలకు ప్రమాదం పొంచి ఉన్నదని, లోతైన గోతులతో చిన్నారులు, పశువులు మృత్యువాత పడతారని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని ఊటుపల్లి పంచాయితీ గ్రామ శివారులోని కంబర్ల చెరువులో ఇష్టం వచ్చిన రీతిలో అక్రమ తవ్వకాలు జరుగుతుండడంతో శనివారం అధికారులు వచ్చి అనుమతులు ఉంటేనే చెరువులో తవ్వకాలు జరపాలని ఆదేశించడంతో అక్రమ తవ్వకాలు ఆపి అనుమతుల కోసం కార్యాలయాలకు పరుగులు తీసినట్లు సమాచారం. రైతు పంట పొలాలకు ఉపయోగపడవలసిన చెరువులోని మట్టిని కొంతమంది ఇష్టం వచ్చిన రీతిలో తవ్వి అక్రమ రవాణా చేస్తూ లక్షల రూపాయల గడిస్తున్నారని, వారి పై సంబంధిత శాఖ అధికారులు నిఘా ఏర్పాటు చేసి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై సూర్య నేటి దినపత్రిక ఇరిగేషన్ ఏఈని వివరణ కోరగా... ఊటుపల్లి పంచాయతీలోని కంబర్ల చెరువులో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బంది వెళ్లి పరిశీలించమని, అక్కడ జరుగుతున్న అక్రమ తవ్వకాలను ఆపి వేసి అనుమతులు ఉంటేనే చెరువుల్లో తవ్వకాలు జరపాలని ఆదేశించినట్లు తెలిపారు.

**-చెరువులలో అక్రమ తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవు:-**



అనుమతులు లేకుండా చెరువులలో మట్టిని అక్రమంగా తవ్వి రవాణా చేస్తే వారిపై కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ నరసింహారావు హెచ్చరించారు. చెరువు మట్టి కావాల్సిన రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ను జత చేసి ఇరిగేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు.

ఆళ్లపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయ కమిటీ అభయాంజనేయ స్వామి విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గౌరిశట్టి నాగభూషణరావు, అబ్బు నాగేశ్వరరావు, గౌరిశెట్టి శ్రీనివాసరావు, నరెడ్ల వెంకన్న, అనుమోలు వెంకటేశ్వరరావు, సంక ప్రభాకర్, బూరుగడ్డ రాములు, సిరి నోముల వజ్రేశ్వరరావు, తెలగాని శ్రీను, సిరి నోముల శ్రీనివాసరావు, నరెడ్ల శ్రీను, నువ్వుల నరసింహారావు, పోకల శ్రీనివాస్, ప్రవీణ్, గౌరిశెట్టి శేఖర్ రావు, భిక్షం నవీన్, ఉత్సవ కమిటీ శోభన్ వినోద్, తులం నాగరాజు, ప్రశాంత్, నరేడ్ల, సతీష్, మంత్రి కృష్ణార్జున్, పానుగంటి నరసింహారావు, బూరుగడ్డ వెంకటేష్, పరమేష్, దీకొండ గణేష్, కొమ్మ మహేష్, నరేడ్ల రాంబాబు, శ్రీరామ్, సతీష్, సంపత్, హరీష్, కుమారస్వామి, మంద సాయి సంపత్, పానుగంటి సతీష్, హరిబాబు, సంక కిరణ్, గుండెబోయిన రామకృష్ణ, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.





## ట్రైనీ ఐపీఎస్ ను ఘనంగా సన్మానించిన ఎస్సై రమణ రెడ్డి

**-స్టేషన్ ఆవరణంలో సిబ్బందితో కలిసి మొక్క నాటిన ట్రైని ఐపీఎస్**



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- లక్ష్మీదేవి పల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ గా మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ కుమార్ సింగ్ శాంతి భద్రతల విషయంలో తనదైన శైలిలో వ్యవహరించారు. పార్లమెంట్ ఎన్నికలలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చాకచక్యంతో వ్యవహరించారు. మూడు నెలల ట్రైనింగ్ కాల పరిమితి అయిపోవటంతో హైదరాబాద్ వెళుతుండగా ఎస్సై రమణారెడ్డి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. స్టేషన్ ఆవరణంలో ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా మొక్కను నాటించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ మాట్లాడుతూ మూడు నెలలు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, వివిధ రకాల కేసులను లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్లో చూశానని చాలా నేర్చుకున్నానని తెలిపారు. తన విధులు నిర్వహించడంలో ఎస్ఐ రమణారెడ్డి,సిబ్బంది ఎంతగానో సహకరించారని వారు తెలిపారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-రామభక్త హనుమాన్ జయంతి వేడుకలు పినపాక మండలంలో గల జానంపేట, తొగ్గుడెం, ఈ.బయ్యారం పోతురెడ్డిపల్లి ఆంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. జానంపేట ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అభయాంజనేయ స్వామి ఆలయంలలో ఉదయం నుంచి భక్తులు చేరుకుని స్వామిని దర్శించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమంతుని ఈ నామాలు ప్రయాణం, నిద్రపోయే ముందు స్మరించినవారికి మృత్యుభయం ఉండదని వారికి సర్వత్ర విజయం లభిస్తుందని భక్తులు విశ్వాసంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యుత్ అంతరాయమా- చరవాణిలో సంప్రదించండి ..

**-ఏడిఈ ఎండి యాసిన్..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- విద్యుత్ లో అంతరాయం వస్తే విద్యుత్ శాఖ అధికారులను చరవాణి (సెల్ ఫోన్) ద్వారా సంప్రదించాలని తెలంగాణ రాష్ట్ర ఎంపీడీసీఎల్ సుజాతనగర్ గ్రామీణ సబ్ డివిజన్ ట్రాన్స్కో ఇంజనీర్ ఎండి యాసిన్ కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం, అత్యవసర పరిస్థితులు, ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసి), విద్యుత్ సమస్యలకు నేరుగా సంబంధించిన అధికారులను చరవాణి ద్వారా సంప్రదించాలని సూచించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం సబ్ స్టేషన్ 9492462322, చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు సబ్ స్టేషన్ 9491075363 ఫోన్ నెంబర్లను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయి తరుణ్, లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది తదితరులున్నారు.

## పాల్వంచలో హనుమాన్ స్వాముల ఇరుమడి కార్యక్రమం

**-హాజరైన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రంలో జన్మించిన ఆంజనేయస్వామి శ్రీ రాముని భక్తుడు. ప్రతి నిత్యం భక్తి శ్రద్ధలతో హనుమను పూజిస్తే లక్ష్మి స్థిరంగా ఉంటుందని, శ్రీరామ భజనలు చేసే చోట ఆనంద భాష్పాలతో అంజలి ఘటిస్తూ స్వామి కొలువై ఉంటాడని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. పాల్వంచలోని రాధకృష్ణ దేవాలయంలో జరిగిన హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భగవంతుని కంటే భక్తుడు గొప్పవాడనే సత్యాన్ని హనుమంతుడు నిరూపించాడని అందుకే హనుమలేని రామాలయం, నంది లేని శివాలయం ఉండదన్నారు.



# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు ఆరెం వెంకటేశ్వర్లు, మహమ్మద్ సదాత్ హుస్సేన్





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఇల్లందు ఏరియా జెకె ఉపరితల డిప్యూటీ మేనేజర్ ఆరెం వెంకటేశ్వర్లు, కే ఓ సి 2 ఫిట్టర్ మహమ్మద్ సదాత్ హుస్సేన్ లను అత్యుత్తమ ఉద్యోగులు గా సంస్థ ఎంపిక చేసింది. వీరు విధి నిర్వహణలో అత్యధిక ప్రతిభ కనబరిచి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో కనబరిచిన క్రమశిక్షణ, శ్రమను గుర్తించిన సింగరేణి సంస్థ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారని జిఎం పేర్కొన్నారు. భవిష్యత్తులో కార్మికులంతా ఇదే స్ఫూర్తితో పని చేయాలని, తోటి ఉద్యోగులకు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలిపారు. అయితే ఉత్తమ ఉద్యోగి గాఎంపిక కాబడ్డ ఆరెం వెంకటేశ్వర్లు కు కొత్తగూడెంలో సంస్థ సి,యం.డి ఎన్. బలరాం నాయక్ చేతుల మీదుగా సన్మానము చేయబడుననని తెలిపారు. అదేవిధంగా మరో ఉత్తమ ఉద్యోగి మమ్మాద్ సదాత్ హుస్సేన్ ను ఇల్లందు ఏరియా జె.కె. కాలనీ సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ నందు నేటి సాయంత్రం 06.30 ని.ల గంటలకు జరిగే వేడుకలలో జి.యం జాన్ ఆనంద్ చేతుల మీదుగా సన్మానం చేయబడునని, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో సహా ఈ కార్యక్రమాలకు హాజరుకావాలని అధికారులు తెలిపారు.

# ట్రిపుల్ఐటీలో ప్రవేశాల కొరకు ఆన్‌లైన్ ప్రారంభం

**–మైనారిటీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– నిర్మల్ జిల్లా బాసరలో గల "రాజీవ్ గాంధీ యూనివర్సిటీ నాలెడ్జ్ టెక్నాలజీస్" లో మొదటి సంవత్సరం ఇంటిగ్రేటెడ్ బీ.టెక్ నందు ప్రవేశాలకు ఆన్‌లైన్ ప్రారంభమైనదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యేడాది పదవ తరగతి, ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఈ కాలేజీ లో కన్వీనర్ కోటాలో 1500, గ్లోబల్ (మేనేజ్ మెంట్ కోటాలో) 150 సీట్లు అందుబాటులో ఉంటాయని, మెరిట్ ఆధారంగా, రిజర్వేషన్లను బట్టి సీట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు 1,50,000, పట్టణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు 2 లక్షల ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 3 నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్, పదవ తరగతి మార్కుల జాబిత , ఆదాయ, కుల ధ్రువీ కరణ పత్రం , నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, తీసుకొని ఈ నెల 22 లోపు వెబ్సైట్ నందు తమ వివరాలను నామోదు చేసుకోవాలని అన్నారు. పిహెచ్‌సి , ఎన్‌సిసి , స్పోర్ట్స్ , కాప్, (ఆర్మీ ఉద్యోగస్తుల పిల్లలు) మాత్రం తప్పని సరిగా ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోని దరఖాస్తుపై విద్యార్థి సంతకం చేసి, ఈ నెల 29 లోపు, కాలేజ్ కి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించాలని సూచించారు . ఇతర వివరాల కోసం 8520860785 నంబర్ కు సంప్రదించాలని అన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి..

**–ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కార్యాచరణ ఉండాలని మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి సూచించారు. శనివారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం పై లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, మండల నోడల్ అధికారి యు ఆనంద కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ఆవాస గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని, బడి బయట పిల్లలను వారి వయసుకు తగ్గ తరగతి గదుల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఉపకార వేతనాలు, ట్రాన్స్పోర్ట్ అలివేన్స్, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సమైక్య సహకారాలతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు అధిక సంఖ్యలో జాయిన్ అయ్యేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ ప్రత్యేక అధికారి, అంగన్వాడి సూపర్వైజర్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు మండల విద్యా వనరుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పరిశుద్ధ మేరీ మాత మందిర వార్షికోత్సవ వేడుకలు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలం లోని కొత్త తండా గ్రామ పంచాయతీ మాలపల్లి గ్రామంలో పరిశుద్ధ మేరీ మాత మందిర 5వ వార్షికోత్సవం ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ తుంపాటి అగస్టీన్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో రెండు జిల్లాల నుండి 10 మంది మత గురువులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మత పెద్దలను శాలువలతో ఆర్ సి ఎం చర్చి సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువతులు, స్త్రీలు, సంఘ పెద్దలు, ఉపదేశులు, యువత, కోయగూడెం, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్, సులానగర్, గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వస్తు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

**– జిల్లా తూనికలు, కొలతల అధికారి కె మనోహర్**

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)– వినియోగదారులు వస్తు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని జిల్లా తూనికలు, కొలతల అధికారి కె మనోహర్ తెలిపారు. శనివారం టేకులపల్లి. మాండలంలో జరుగుతున్న వారాంతపు సంతలో కూరగాయలు, మాంసం, పండ్ల దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించి తూకపు బాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు తూకాలలో వినియోగదారులను మోసాలకు గురిచేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏదేని వస్తువు కొనుగోలులో వినియోగదారులు తూకంలో నిశిత పరిశీలన చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వస్తువు బరువు సక్రమంగా ఉన్నదో లేదో వినియోగదారులు పరిశీలించుకోవాలని తెలిపారు. తూకం తక్కువున్నట్లు గమనిస్తే తక్షణమే వ్యాపారులను ప్రశ్నించాలని ఆయన సూచించారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. కూరగాయలు, పండ్ల వ్యాపారులు వినియోగిస్తున్న తూకపు బాట్లను పరిశీలించి ముద్రలు వేయించినట్లు ఆయన పేర్కొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు.

టేకుల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– విత్తన విక్రయ దుకాణాదారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం సీడ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజ్ కుమార్ , మండల వ్యవసాయ విస్తీరణ అధికారి అన్నపూర్ణ హెచ్చరించారు. శనివారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఆయా విత్తన దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువులు, విత్తనాల బస్తాలతో పాటు విత్తన షాప్ లోని స్టాక్ రెజిస్టర్స్, బిల్ బుక్స్ లను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల వివరాలు, బస్తాలు, కొనుగోలు చేసిన తేదీ వివరాలను పరిశీలించారు. గ్రామంలో ఎవరైనా లూస్ విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**–టేకులపల్లి మండలంలో ఫ్యూస్ ఆఫ్ కాల్ సెంటర్.**

టేకులపల్లి, బొమ్మనపల్లి సెక్షన్ పరిధిలో వినియోగదారులకు ఇంటికి విద్యుత్, వ్యవసాయానికి విద్యుత్ 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా ,విద్యుత్ పోయిన యెడల విద్యుత్ వెంటనే ఇచ్చే విధంగా వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్దేశంతో ఫ్యూస్ ఆఫ్ కాల్ సెంటర్ ను శనివారం ఏర్పాటు చేయడం జరిగిందని ఏ ఈ హాట్కర్ దేవా, ఏఇ. బుజ్జి కన్నయ్య తెలిపారు. బొమ్మనపల్లి సబ్స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈ క్రింద నెంబర్ కు ఫోన్ చేయగలరు. 9492462316 కోయగూడెం సబ్స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు. 9542264867 టేకులపల్లి సబ్స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు. 9491075362 బొమ్మనపల్లి సెక్షన్ ఫీవర్ ఆఫ్ కాల్ నంబర్ 9392388 292 మరియు 9493546447 ఫోన్ చేయగలరని తెలిపారు. వినియోదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ప్రాణాంతక ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లో జూన్ మాసం ,భవిష్యత్తులో ప్రాణాంతక ప్రమాదాల నివారణ కోరకు ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశంను శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా జూన్ నెలలో జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ 2024 సంవత్సరంలోని జూన్ నెలని ప్రమాద రహితంగా ఎలాంటి ఫాటల్ ఆక్సిడెంట్ లు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడికి ఉంది అని తెలియజేశారు.ప్రతి ఒక కార్మికుడు నా భద్రత నా బాధ్యత, (ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా పనిచేయడం నా కర్తవ్యం) మై ఎం ఇస్ జీరో హర్ం అనే నినాదంతో ఎలాంటి చిన్న ప్రమాదానికి చోటు ఇవ్వకూడదని తెలియజేశారు.సింగరేణి సంస్థలో జరిగిన వివిధ రకాల ఫాటల్ ప్రమాదాలను వివరిస్తూ చిన్నచిన్న ఆజాగ్రత్తల వల్లే ప్రమాదాలు జరిగాయని ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో కార్మికులు గని ప్రమాదాల కంటే ఇతరాత్రా ప్రమాదాలు అయినటువంటి రోడ్ యాక్సిడెంట్స్, ఆరోగ్య సమస్యల వల్లే ఎక్కువ మంది చనిపోయారని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని అలాగే ఉద్యోగులు విధులకు హాజరయ్యేటప్పుడు మస్టర్ సమయం కంటే ముందుగా బయలుదేరాలని, ఇంటి వద్ద నుంచి ప్రారంభమైనప్పటి నుండి భద్రత అవసరమని మోటార్ వాహనాలపై వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ నందు వస్తున్నప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. విధిగా హెల్మెట్ ని ధరించి ప్రయాణించాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజన్ కే.జి. తివారీ, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, రక్షణ అధికారి ఈ.ఈశ్వరయ్య, ఫిట్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస్ మరియు సెక్షన్ ఇంచార్జ్, షిఫ్ట్ ఇంచార్జ్, ఇంజినీర్స్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్లు, గెయిన్ వెల్ స్టాప్,మైనింగ్ సిబ్బంది, ఇతర టెక్నికల్ స్టాప్స్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏరియా లోని సమస్యలను పరిష్కరించాలి



**జి.ఎం.కు మెమరాండం ఇచ్చిన ఐఎన్టియుసి నాయకులు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ శాలెం రాజు ను ఐ ఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , నాయకులు శనివారం కలిసి ఏరియాలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మెమొరాండం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం జె.వి.ఆర్ ఈపి, సి.హెచ్.పి కి సంబంధించి జె.వి.ఆర్ ఓ.సి.పి, నుంచి మధ్యాహ్న భోజనం వస్తున్నదన్నారు. ఈపి,సి.హెచ్.పి ఉద్యోగులు వివిధ ప్లేసులలో ఉండడం వలన వారికి భోజనం అందించడానికి, జేవియర్ ఓసి క్యాంటీన్ లో ప్యాకింగ్ చేసి పంపడం మూలాన యాజమాన్యా నికి, కొంత ఖర్చు అవుతుంది కాని, సమయం మిగులుతుందన్నారు. ఇప్పటి వరకు యాజమాన్యం ప్యాకింగ్ చేసి ఇవ్వడం జరిగిందని, యాజమాన్యం కార్మికుల దగ్గర నుండి రూ 5 లు వసూలు చేయాలని, యూనియన్ ప్రతినిధులకు చెప్పడం జరిగిందని తెలిపారు. గతంలో ఏ రుసుము లేకుండా భోజనాన్ని ఉద్యోగుల వద్దకు తెచ్చి ఇచ్చారో, అదేవిధంగా అందించే బాధ్యత యాజమాన్యందే అని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం ఏరియా సమస్యలను ఏరియా జి.ఎం కు వివరించడం జరిగింది, గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ లో ఏ/సీ సౌకర్యం త్వరగా కల్పించాలనీ,సి.ఆర్ క్లబ్ లో విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ రూమ్ త్వరగా ప్రారంభించాలన్నారు. సత్తుపల్లి కమిటీ హాల్ వెంటనే ప్రారంభించాలని, కాలనీలలో నీటి ఎద్దడిని నివారించాలని, వీ.కే ఓసిపిని త్వరగా ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఏరియాలోని మైన్స్, ఓ.సి.పి, డిపార్ట్మెంట్ల లో ఉన్న ఖాళీలను ప్రమోషన్స్ ఇచ్చి భర్తీ చేయాలని తెలియజేశారు. అందుకు జి.ఎం సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైజిఎం శివకేశవులు, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, ట్రెజరర్ భీముడు, కార్యదర్శి విప్లవ రెడ్డి, సకినాల సమ్మయ్య,ఎం కొమరయ్య, వసంత్ ,లక్ష్మణరావు, లెనిన్ బాబు, అమర్ లాల్ , మల్లికార్జున్, మురళి,మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు,తదితరులు పాల్గొన్నారు.

## టీబిజికేఏస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో కార్పొరేట్ టీబిజికేఎస్ ఆఫీస్ నుండి అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అశులు బాసిన అమరవీరులకు పూలతో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు వన వెంకటేశ్వరరావు , టీబీజీకేస్ రాష్ట్ర అధ్యక్షులు రాజిరెడ్డి సూచనల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీ లో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, రీజినల్ సెక్రటరీ కుసన వీరభద్రం, కార్పొరేట్ ఏరియా ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా ఇన్చార్జి గడప రాజయ్య, కేకే శ్రీనివాస్,వేణు,తొగర రాజశేఖర్, సూరిబాబు, మొయినుద్దీన్, జివిస్ శ్రీనివాస్, బూర్గుల రవికుమార్, గణేష్, సూరజ్, మహేందర్,అరుణ్, తిరుపతి, వేములప్రసాద్, రఫీ, వాసు, రాజు, షేమ్మి, అశోక్, అనుదీప్, కన్నీ, సుధీర్ టీబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమనులు పాల్గొన్నారు.



## నూతన సెక్యూరిటి ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వంగా శ్రీనివాస్

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం సింగరేణి ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లో శనివారం నూతనంగా సెక్యూరిటి ఆఫీసర్ గా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వంగా శ్రీనివాస్ రావు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి రామ్ సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన ఇన్చార్జి, సూపర్ వైజర్ లు యాక్టింగ్ సూపర్ వైజర్ లు సుంకరి శ్రీనివాస్, రాజు, దినేశ యాదవ్,సుధాకర్,మురళీ, జితికు రాంబాబు, తిలక్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజేష్ లు ఆయనకు అభినందనలు తెలిపారు.



## ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో పులిహెూర,మజ్జిగ పంపిణీ

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా తమ్మిశెట్టి విజయ్ తన సొంత ఖర్చులతో రైస్ మర్చంట్ ముందు చుంచుపల్లి ఆర్యవైశ్య మండల కమిటీ వారి అనుభంధంతో వారణాసి సురేష్ ఆధ్వర్యంలో శనివారం ప్రసాదం పులిహెూర,మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఆర్యవైశ్య మండల కమిటీ ప్రెసిడెంట్ వారణాశి సురేష్, ముఖ్య అతిధులు ఆహ్వానితులు పల్లపోతు వాసు హాజరైయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి మహేష్, వందనం వీరభద్రం, గరిణే వెంకటేశ్వరావు,దొంతుల వెంకన్న, వారణాసి వెంకటేశ్వర్లు,సాయి కళ్యాణ్, నాగు బండి రాంబాబు, కిరాణం కొట్టు రాజా,తెల్లాకుల నవీన్, క్యాటరింగ్ స్వామి, చందా వీరు, గ్రంధి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

